Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 32

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 26-2-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

301638

ఆంధ్ర పత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

		రూ.	పై.
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు మాసముల చందా	...	7	00
నెల చందా (పోస్టుద్వారా)	...	2	50
విడిప్రతి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

పాకిస్తాన్‌తో చర్చల కొనసాగింపు విషయంపై ప్రభుత్వాలోచన

లోక్‌సభలో నెహ్రూ ప్రకటన: ఆక్రమిత కాశ్మీర్‌పై చైనాతో ఒప్పందం అనుచితమని ప్రధాని విమర్శ

పరిస్థితుల ప్రోద్బలాన్నిబట్టి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:

చైనాతో సరిహద్దు ఒడంబడిక చేసుకోవటానికి పాకిస్తాన్ పూనుకున్నందువల్ల ఇక కాశ్మీర్ గురించి పాకిస్తాన్‌తో సంప్రతింపులను కొనసాగించటంలోని ఉచితానుచితాలను ప్రభుత్వం 'ఆలోచిస్తు'న్నదని ప్రధానమంత్రి నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

పరిస్థితుల ప్రోద్బలాన్నిబట్టి (ఈవిషయం) నిర్ణయిస్తామనుకూడా ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఈ వైఖరిని గురించి వచ్చిన ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ ప్రధాని ఇలా అన్నారు: ఈ వైఖరిని అవలంబించటం భారత ప్రయోజనాలకు వ్యతిరేకమన్నది వేరే చెప్పనక్కరలేదు. పాక్ విదేశాంగమంత్రి పెకింగ్ యాత్ర ఉద్దేశాలేమిటి, సమయంగానీ సరియైనదని మనం భావించటంలేదు. ఈ ఒడంబడికకు అభ్యంతరం తెల్పుతూ మనం పంపిన లేఖకు పాకిస్తాన్ లాంఛన రీత్యా జవాబే పంపలేదు. ఈ విషయమై మన అభిప్రాయాలను అక్కడి మన ప్రతినిధి ద్వారా పాక్ విదేశాంగ మంత్రికి విశదం చేశాము. ఆయన ఏదో సమాధానం చెప్పారు.

శ్రీ హెచ్.సి. నుఖుర్ పాకిస్తాన్‌విషయంలో మనల్ని పూర్తిగా అలక్ష్యంచేసి, చైనాతో క్రింద మీదా పడుతూ, మనపైన ఆసియా ఆఫ్రికా దేశాలలో దుష్ప్రచారం సైతం చేస్తున్నప్పుడు అదేవిషయం గురించి ఆ దేశంతో సంప్రతింపులు కొనసాగించటం ఏమి ఉచితం?

శ్రీ నెహ్రూ: ఉచితానుచితాలను నిర్ణయించటం నాకు కొంచెం కష్టమైనపని. పాక్ ప్రభుత్వం చేసినపనినీ, అందుకు అది ఎంచుకొన్న సమయాన్నీ విమర్శించటంలో గౌరవ సభ్యుడు సరైనపని చేశారు. అయిన అలవిధంగా అనటానికి ఆస్కారంవుంది. అయినా మనం అన్నివిషయాలనూ కూడా ఆలోచించాలి. అది జరుగుతున్నది. పరిస్థితుల ప్రోద్బలాన్నిబట్టి నిర్ణయించేస్తాము. ఇంతకంటే ఇప్పుడు దీనిని గురించి స్పష్టంగా ఏమీ చెప్పలేను.

బడ్జెట్ పద్దులపై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 25: ఆంధ్రప్రదేశ్ శాసనసభ మార్చి 4 నుండి 1963-64 సంవత్సరము బడ్జెటు గ్రాంటులను పరిశీలిస్తుందని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు ప్రకటించారు.

మార్చి 4, 5: లాండ్ లిటిగేషన్, జిల్లా పరిపాలన; జమీందార్లకు నష్టపరిహారం,

మార్చి 6, 7: వ్యవసాయం, పశువుల పరిశ్రమ, పశుగ్రాసాభివృద్ధి, అడవులు,

మార్చి 8: సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణసేవ, స్థానికాభివృద్ధి కార్యక్రమాలు.

మార్చి 9: విద్య,

మార్చి 11, 12: సర్వార్థ ప్రాజెక్టులు ఇరిగేషన్, ఇరిగేషన్‌పై పెట్టుబడి.

మార్చి 13: విద్యుచ్ఛక్తి, విద్యుచ్ఛక్తిపై పెట్టుబడి,

మార్చి 14: పబ్లిక్‌వర్క్సు, పబ్లిక్ వర్క్సుపై పెట్టుబడి,

మార్చి 15, 16: ఎక్సయిజు, గిరిజన, హరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమం.

మార్చి 18, 19: పరిశ్రమలు.

మార్చి 20: ఉద్యోగోపాధి కేంద్రాలు, కార్మికశాఖ.

మార్చి 21: వైద్యం, ప్రజారోగ్యం.

మార్చి 22, 23: న్యాయ పరిపాలన, జైళ్లు.

మార్చి 26, 27: శాసనసభ, రాజ్యాధికారులు, మంత్రులు.

మార్చి 28: ద్రవ్యస్థిరీకరణ బిల్లుపై చర్చ.

మార్చి 29: ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాలపన్ను (సవరణ) బిల్లు.

మార్చి 30: అమ్మకాలపన్ను సవరణ బిల్లు సెలెక్టుకమిటీకి నివేదన.

ఫిబ్రవరి 28 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా కోతి తీర్మానాలను శాసనసభా కార్యదర్శి మాకివ్వాలని అందజేయాలని సభాపతి ప్రకటించారు.

ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం: 5 గురి మృతి

స్పెయిన్‌లో సంఘటన

సారగోసా, స్పెయిన్, ఫిబ్రవరి 24 — ఇటీవలి సుమారు 30 మైళ్ళదూరంలో ఉన్న లూర్టైంటు సమీపంలో నేడు బార్సిలోనా—కరూనా ఎక్స్‌ప్రెస్ గుడ్స్ పెట్టెలతో ఢీకొనటంతో 5 గురు మరణించారు, 30 మందికి పైగా గాయపడ్డారు.

యాత్రికులుగా వచ్చే లడక్ బౌద్ధులకోసం ఢిల్లీలో యమునానదీతీరంలో బేలా రోడ్డు మీద నిర్మించిన ఈ బౌద్ధవిహారానికి ఈనెల 24-వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు. లడక్ లామాధిపతి శ్రీ కుషక్‌బహూళ కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

లడక్‌లోని సైనికప్రాంతంలో మనం పొరస్థావరాలు పెట్టలేదని నెహ్రూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:

లడక్‌లో చైనా ఖాళీచేసిపోయిన ప్రాంతాలలో భారత ప్రభుత్వం ఇంకా పొరపాలనా కేంద్రాలను ఏర్పాటు చేయలేదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

సభ్యులు వేసిన మరికొన్ని ప్రశ్నలకుసమాధానమిస్తూ, తాను పూర్వం చెప్పినట్లు, చైనా గస్తీ కాలంలో ప్రతిపాదనలను వివరణలతోసహా ఆమోదించని పక్షంలో అవి లేనట్లేనని, ఇందులో చైనా కోసం వేచి తుష్ణీంభం అన్నదే లేదని, ఆ దృష్టితోనే దేశరక్షణకు అవసరమైన అన్ని పనులు సరిసమంతా జరుపబడుతున్నాయని, చైనా ఆమోదంకోసం నిరీక్షిస్తూ కూర్చోడం భారత ప్రభుత్వ విధానంకాదని కూడా ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

లడక్‌లో చైనా ఉపసంహారాన్ని గురించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఇట్లా చెప్పారు: లడక్‌లో రాముచెప్పిన లక్షణ రేఖవెంబడిగా చైనా సైన్యాలు 20 కి.మీ వెనుకకు వెళ్లాయి. అట్లా నిష్పైనిక ప్రాంతంలంటూ ఒకటి ఏర్పడింది. ఆ ప్రాంతాన్ని చైనా సైన్యాలు ఖాళీచేశాయి. అయితే అక్కడ ఇంకామనం మన పొరపరిపాలనా కేంద్రాలను ప్రారంభించలేదు.

అప్పుడు శ్రీ కామత్ ఒకప్రశ్న వేశారు. చైనా ఖాళీచేసిపోయిన ప్రాంతాల విషయంలో అక్షిక్‌కు సంబంధించినంత వరకు మనం వేరే విధానాన్ని అనుసరిస్తున్నాము, ఎందుచేత? భారతసైన్యాన్ని అక్కడికి పోకుండా అరికట్టడం జరుగుతుందా? అని అడిగారు.

శ్రీ నెహ్రూ మనల్ని ఎవరు అవమానించలేదు. నిజానికి కొన్ని ప్రాంతాలలో మనం ముందుకు జరిగాము. అది పూర్తిగా సైన్యానికి సంబంధించిన విషయంకనుక అందువల్ల వారు తమ వీలును బట్టి ఏమి చెయ్యాలో, ఎప్పుడు చెయ్యాలో, నిర్ణయించుకోవలసి వుంటుంది."

కొలంబో ప్రతిపాదనలు

కొలంబో ప్రతిపాదనలపై ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆ ప్రతిపాదనలను చైనా పూర్తిగా ఆమోదించని పక్షంలో అవి నేంకూలినట్లేనని ప్రధానమంత్రి విశదం చేశారు. ఇందులో చైనా ఏమి చేస్తుందో అని భారత ప్రభుత్వం నిరీక్షించడంలేదని గూడా చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలపట్ల చైనా ప్రభుత్వం విధానం ఏమిటని కొంతమంది సభ్యులు ఒకటేపర్యాయం ప్రశ్నించడంవల్ల శ్రీ నెహ్రూ కొంచెంగా విసుక్కున్నారు. ఒక కాంగ్రెస్ సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ రెండు రోజుల పాటు ఆ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. అప్పటికి అవి అర్థంకాని పక్షంలో గౌరవ సభ్యుడు చైనావారికి వ్రాసి ఆ సంగతేమో తెలుసుకోవడం మంచిది" అన్నారు.

అప్పుడు శ్రీ ఎన్. జి. రంగా ప్రభృతి వక్తలు కొందరు ప్రధానమంత్రి ప్రతిపాదనలను ఆమోదించని పక్షంలో అవి నేంకూలినట్లేనని ప్రధానమంత్రి విశదం చేశారు. అయిన ఇంకా ఇట్లా అన్నారు: ఇది పూర్తిగా సైన్యానికి సంబంధించిన విషయంకనుక అందువల్ల వారు తమ వీలును బట్టి ఏమి చెయ్యాలో, ఎప్పుడు చెయ్యాలో, నిర్ణయించుకోవలసి వుంటుంది."

నీఫాలోకి సేనలు: నెహ్రూ ప్రకటన

తాను ఎప్పుడు తలుచుకుంటే అప్పుడు భారత్ ప్రభుత్వంలోస్థానం వైపుల్సు బలాన్ని చైనా ఖాళీచేసిపోయిన నీఫా ప్రాంతంలోకి పంపించ వచ్చునని, ఆ ప్రాంతాలలోకి భారతసైన్యాన్ని పంపరాదనే నిషేధం ఏమీ లేదని గూడా శ్రీ నెహ్రూ సభవారికి తెలియజేశారు.

పద్ధతి బాగుండలేదని అభిప్రాయపడ్డారు.

"ప్రధానమంత్రి ఏమి చెప్పినా దానిని అయ్యవారి ముద్రలాగా అంతా ఆమోదించాలని అభిప్రాయమా? అని ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ — ఉచితము, అనుచితము అయిన అంశాలను గూర్చి సూటాల్లాడే పార్టుకు ప్రతిపక్షాలకే వున్నది!

పంట నష్టంవల్ల రైతు కష్టంపై ప్రభుత్వం ఔదాసీన్యము

సభ్యుల విమర్శ: శాసనసభలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 25:

అధికవర్షాలవల్ల ఆంధ్రప్రదేశ్‌లో అనేక జిల్లాల్లో పంట విపరీతముగా దెబ్బతిన్నదని, పంట రాలుబడి యకరానికి ఆరు, ఏడు బస్తాలవరకు పడిపోయిందనీ, గత సంవత్సరము కంటే ఈ ఏడాది ధాన్యము ధరలు తగ్గిపోయాయనీ, ఈ పరిస్థితిని ఆర్థికమంత్రి తమ బడ్జెట్ ప్రసంగములో తడవకపోవడము విచారకరమనీ నేడు శాసనసభలో పలువురు సభ్యులు విమర్శించారు.

1963-64 బడ్జెట్‌పై నేడు శాసనసభలో సాధారణ చర్చ ప్రారంభమైంది. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రతిపక్షము తంతెన చర్చను ప్రారంభిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ చేమలపల్లి శ్రీకృష్ణ ఈ విధముగా చెప్పారు: "ఆర్థికమంత్రి గారి బడ్జెట్ ప్రసంగము అనేక విషయాలపట్ల సంతృప్తిని వెల్లడించింది. కాని యథార్థ పరిస్థితి గమనించితే ఈ సంతృప్తికి ఆస్కారము లేదని తేలుతుంది. ముఖ్యంగా రాష్ట్రములో పంటల నష్టాన్ని గురించి ఆర్థికమంత్రి ప్రసంగములో అసలు ప్రస్తావనే లేకపోవడము విచారకరము. అధికవర్షాలవల్ల అనేకప్రాంతాలలో పంటపూర్తిగా దెబ్బతిన్నది. అర్థికమంత్రిగారి స్వంతజిల్లా అయిన గుంటూరు జిల్లాలో దాదాపు 12 లక్షల యకరాలలో రాలుబడి యకరానికి 7 బస్తాల చొప్పున తగ్గింది. కృష్ణాలో యకరానికి 5 బస్తాలవంతున పంట తగ్గింది. పశ్చిమ గోదావరిజిల్లాలో సగానికి సగము రాలుబడి అయింది. అల్లాగే మెట్ట భూములలో కూడా పంట దెబ్బతిన్నది. దీనికి తోడు కొంకి పురుగువల్ల పంట వివరీతముగా నష్టపడింది. ఇది ఇల్లాలుండగా ఈ ఏడాది ధాన్యం ధరలు గత ఏడాదితో పోల్చిచూస్తే బాగా తగ్గిపోయినవి. పీటన్నింటివలన రైతులనానా అగచాట్లకు గురి అవుతున్నారు.

అర్థికమంత్రికి ఇదేమీ పట్టనట్లువున్నది. సైగా ప్రభుత్వము రైతులవద్ద అదనపు శిస్తుగోళ్లు ఊడగొట్టి వసూలుచేస్తున్నారు. బకాయిలనుకూడా ఇదే తరుణములో వసూలు చేస్తున్నారు. పీటన్నిటికీతోడు ఇప్పుడు దేశరక్షణనిధికి కూడా రైతులవద్దనుండి నిర్బంధముగా లేని వసూలుచేస్తున్నారు. దీనివల్ల రైతాంగము నిలవద్రొక్కుకొనలేని పరిస్థితిలో వున్నది."

శ్రీ కృష్ణాతమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రములో నిరుద్యోగము ప్రబలిపోతున్నదన్నారు.

దీనికితోడు ఇప్పుడు ప్రభుత్వము అనులు జరుపుతున్న సువర్ణ నిబంధనలవలన ఆంధ్రప్రదేశ్‌లో లక్షాయాభై వేలమంది స్వర్ణకారులకు పనులుపోయి నిరుద్యోగులుగా తయారు అయ్యారన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను తీసివేస్తున్నారు. దాదాపు 16 వేలమంది ఉపాధ్యాయులు ఈ తగ్గింపులకు గురి అయినారు. ఐ. యస్. టి. డి. మొదలైన పరిశ్రమలలోకూడా పనివారిని పెద్ద సంఖ్యలో తీసివేస్తున్నారు. ఈ నిరుద్యోగ సమస్య తీవ్రతను అర్థికమంత్రిగాని, ప్రభుత్వముగాని గుర్తించినట్లు లేదు.

అర్థికమంత్రి ప్రసంగాన్ని పరిశీలించినట్లయితే ఒక్క విషయంమీద కూడా ఖచ్చితముగా ఇదమిత్థంగా అభిప్రాయాన్ని వెల్లడించలేదు. ఎంతసేపటికి అదికావచ్చు, ఇదిరావచ్చు, అ విధంగా జరుగనమ్మ ఇట్లా అనందిగ్ధముగానే నడిచింది ఆయన ప్రసంగము. బడ్జెట్ మిగులు కూడా అంకెల గారడీలాగా వుంది. అప్పుచేసి పప్పుకూడు అన్నట్లువున్నది. మనఆర్థికస్థితి, ప్రణాళికా పద్దుకాల అమలులో మనకు 9 కోట్ల రూపాయలు లోటువున్నది. డాక్టర్ లోకనాథం నివేదిక ననుసరించి 1970 సంవత్సరానికి మనము ఇతర రాష్ట్రంతో చేరుకోవాలంటే ఎన్నో కోట్ల రూపాయల ఆదాయం అభివృద్ధి చేసుకోవలసి వున్నది. మనయూడవ ప్రణాళికాంతాన్నయినా, ప్రభుత్వము ఇప్పుడు అనుసరిస్తున్న విధానముతో చెరవేర్చగలమా అన్నది సందేహాస్పదము. ఆదాయాన్ని పెంపొందించాలంటే మాటిమాటికి రైతు పీడన భారమువడుతున్నది. దేశములో అత్యవసరపరిస్థితి జమీందార్లకు నష్టపరిహారము చెల్లింపుకు అడ్డురాదేమో. అన్నింటికి ఒక్కరైతే కనబడుతున్నాడు. మన పరిస్థితిచూస్తే అసమర్థుని జీవయాత్రవలె వున్నది. దేశరక్షణకు మాయాలు కార్మికులు, రైతులు, ఉపాధ్యాయులు సింహాత్యాగాన్ని ప్రదర్శించితే లక్షల రాజభరణము పుచ్చుకునే నైజాంవంటివారు ముందుకు రావడంలేదు.

'మనరాష్ట్ర' ఆర్థిక పరిస్థితిని పెంపొందించుకునేందుకు ప్రభుత్వము గట్టి చర్యలు చేసుకోవాలి. జయరాజుకమిటీ సర్వే చేయించి ఒక బ్రహ్మాండ సభకును రూపొందించారి. సింగరేణి మొదలైన పెద్ద పరిశ్రమల అభివృద్ధికి ఇలోధిక కృషిచేయాలి. నూతనముగా అనేక పరిశ్రమల స్థాపనకు పూనుకోవాలి. విద్యుత్ శక్తిని పెంచడానికి నాగార్జునసాగర్, శ్రీశైలంవంటి ప్రాజెక్టులను చేబట్టాలి.

ఆ పిమ్మట శ్రీ శ్రీ కృష్ణ నదీజలాల వివాదములో కేంద్రమంత్రుల పరస్పర విరుద్ధ ప్రకటనలను ప్రస్తావించి 'మనసులో మార్యమువున్నా, మళ్లావూపు లాగా నవ్వి' పట్టున్నాయి ఆ ప్రకటనలు అని వ్యాఖ్యానించారు.

రాష్ట్రీ ఆర్థిక వనరులను అభివృద్ధి చేయాలంటే ఆదాయపు పన్ను, అమ్మకాల పన్ను, ఎక్సయిజు సుంకాలపద్దులక్రింద వున్న కోట్లాది బకాయిలను తక్షణము వసూలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. విఫలమైన మద్య నిషేధాన్ని ఎత్తివేయాలన్నారు. దేశరక్షణ కృషికి తోడ్పడాలని కమ్యూనిస్టుపార్టీ సవంబరులో తీర్మానించిందనీ, ఈ తీర్మానాన్ని ప్రధాని నెహ్రూకూడా హర్షించారనీ, అందువల్ల కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయాలనీ శ్రీ కృష్ణ అభ్యర్థించారు.

మీ క్రమశిక్షణ భారత దేశానికి బలం

శాసన పరిషత్‌కు జగన్నాథం ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 25: శ్రీమల్లి పూడి పల్లంరాజుగారి మృతివలన శాసనపరిషత్‌లో ఏర్పడిన ఖాళీలో పరిషత్ సభ్యులుగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యస్. వి. జగన్నాథం పోటీ లేకుండా ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

శాసనసభా కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి నేడు ఈ ఎన్నిక ఫలితాన్ని ప్రకటించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: దెయిలీ ప్రతాప్ సంపాదకుడు, ప్రఖ్యాత ఆర్యసమాజ నాయకుడు శ్రీ మహేశ్ కృష్ణన్ తమ 82 వ ఏట నిధనమందించారు.

చైనా సైన్యానికి అప్రమత్తం ఉత్తర్వు

దేశం సరిహద్దులను గౌరవించి ప్రేమించాలని ఆదేశం

గాంగ్టోక్, ఫిబ్రవరి 25:

చైనా సైన్యాలను అప్రమత్తంగా వుండవలసిందని టిబెట్టులోని చైనీయ రాజకీయమండలి ఒకఉత్తర్వును జారీ చేసింది.

ఈ ఉత్తర్వు "టిబెట్టుడైలీ" అనే పత్రికలో ప్రకటింపబడింది. చైనా వారు, టిబెటన్‌లుగూడా సైన్యాన్ని ప్రేమించాలని, గౌరవించాలని, ఆ సైన్యానికి సంఘంలో ప్రధానస్థానాన్ని ఇవ్వాలనిగూడా ఈ ఉత్తర్వు కోరుతున్నది.

దీనినిబట్టి చైనాసైన్యం అంటే టిబెటన్‌లోనేగాక; టిబెట్‌లో వుంటున్న పౌరులు గూడా పెద్దపోమ ఏమీలేదని, చైనాసైన్యం తాను మామూలు పౌరులకన్నా ఉన్నతమైనట్లు భావిస్తున్నదని అభివ్యక్తం అవుతున్నట్లు రివిశీలకులు భావిస్తున్నారు.

"చైనాసైన్యం టిబెటు ప్రజను ప్రేమించాలి. దేశ సరిహద్దులను ప్రేమించాలి. పార్టీ సిద్ధాంతాలను విధానాలను అనుసరించాలి" అని గూడా ఈ ఉత్తర్వు ఆదేశిస్తున్నది. (నా.సెన్)

అమెరికా-కాంగో వాణిజ్య ఒప్పందం

లియోపోల్డ్‌విల్, ఫిబ్రవరి 24: అమెరికా-కాంగో వాణిజ్య సమాధానంపై నేడు సంతకాలు జరిగాయి. కాంగో తరపున ప్రధాని శ్రీ అదౌలా సంతకం చేశారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ తాను ఎంతో సంతోషించానని, మొదట కాంగో వాసిని, తర్వాత ఆఫ్రికన్‌ను అన్నారు.

ఒడ్డుని కారుణ్యతత్వమే ప్రపంచానికి తరణోపాయం

ఢిల్లీలో విహారాన్ని ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: స్వర్థా విదళితము, యుద్ధ విచలితము అయిన ప్రపంచం ఉపశమనోపదేశాలకోసం తొందరను బుద్ధభగవానుని కారుణ్యతత్వాన్నే ఆశ్రయించవలసి వస్తుందని ప్రధాన మంత్రి నెహ్రూ నేడిక్కడ వాక్రుణించారు.

శ్రీ నెహ్రూ యమునానదీ తీరంలో 6 లక్షల రూపాయలు పెట్టి నిర్మించబడిన లడక్ బుద్ధవిహారానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలోనే ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు: బుద్ధభగవానుని మహనీయత త్యాగ ప్రచారానికి ఇది కేంద్రంగా వుండగలదని ఆశిస్తున్నాను. టిబెట్టునుంచి కాందిశీకులుగా వచ్చినవారికీ, లడక్, నీఫాలనుంచి తలదాచుకో వచ్చినవారికి ఇక్కడ ఆశ్రయం ఇస్తున్నందుకు సంతోషం. ప్రస్తుతం 40 వేల మైళ్లకు మంచి టిబెటన్లు ఈ దేశంలో వున్నారు. వీరంతా అక్కడ బౌద్ధమత విశ్వాసానికి ప్రయత్నం ఉదుగా ఇళ్ళు వాకిళ్ళు వదిలిపెట్టి రావలసివచ్చింది. ఒక విధంగా వారు బుద్ధభగవానుని రక్షణలో నివసించేందుకు వచ్చారని అనవచ్చు. ఈ దేశంలో నాకెక్కడవున్నా వారితాన్నే వారు అవలంబించి, అనుసరించుకోవచ్చు. లడక్, నీఫా ప్రాంతాలవారు బాధా బయటివారి దుర్భరతకు గురి అయి, నిర్వాసితులై వచ్చారు. వారిలో కొందరు తిరిగి స్వస్థలాలకు వెళ్ళారు గాని, వారి పిల్లలు ఇక్కడేవున్నారు. వారందరికీ సరియైన విద్యాబుద్ధులు నమకూర్చే బాధ్యత మనమీద వుంది:

తొల్లింట కాశ్మీర్‌లో లడక్ వ్యవహారాల మంత్రి కిషన్ బకులా ప్రధాని ప్రభృతులు స్వాగతం చెయ్యగా, అనామధేయులు లడక్ వారి దేవి అంతర్భాగంగానే వుంటున్నప్పటికి, దేశం స్వతంత్రం అయిన తర్వాతనే అక్కడి ప్రజల సముద్ధరణకు ప్రయత్నాలు జరిగాయన్నారు.





ఇండియన్ ఏరోలైన్స్ కార్పొరేషన్‌వారు కొత్తగా డిడిఆదని ప్రవేశపెట్టిన ఫోకర్ ఫ్రెండ్‌షిప్ విమానం. నేటినుంచి మద్రాసు—తిరుచి—మధుర—తిరువేంద్రంలో ప్రయాణంచేసే ఈ సర్వీసుకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ఆదివారం ప్రారంభోత్సవంచేశారు.

యావద్దేశ ప్రాతిపదికపై విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ

7 మండలాలు ఏర్పర్చాలని ప్రభుత్వ ప్రవీణుల సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పంపిణీ యావద్దేశ ప్రాతిపదికపై జరగటానికి వీలుగా ఉత్పాదన కేంద్రాల నిర్మాణ, నిర్వహణల నిమిత్తం ఇప్పటి కేంద్రవిద్యుచ్ఛక్తి వ్యవహారాల మండలిని తగినంతగా అభివృద్ధి చేయటం, ఏడు ప్రాంతీయ మండలాలను ఏర్పాటు చేయటం అవసరమని కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ప్రవీణులు సిఫార్సు చేశారు.

ప్రస్తుత అవాంతర పరిస్థితిలో, లభ్యమయ్యే విద్యుత్తును వీలైనంత ఉత్తమంగా వినియోగించుకోవాలని, ఉత్పత్తి సమధికవేగంతో రిగేటటందుకుగాను ప్రధాన పరిశ్రమలకు సాధ్యమైనంత త్వరలో లక్ష్యసాధనకు ఎక్కువ విద్యుత్తు సరఫరా చేయటం, అవసరమనీకూడా వారు అభిప్రాయపడ్డారు.

ఈ ప్రవీణుల సమావేశం కేంద్ర జల, విద్యుత్ వ్యవహారాలమండలి సభ్యుడూ, విద్యుచ్ఛక్తి సర్వేసంఘం అధ్యక్షుడూ అయిన కె. ఎ. ఎన్. నాయర్ అధ్యక్షతను జరిగింది. రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండల, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కంపెనీల ప్రతినిధులూ, ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులూ పాల్గొన్నారు.

ప్రస్తుతంవున్న విద్యు దుత్పాదన కేంద్రాలనూ, కొత్తగా నెలకొనవున్నవాటినీ దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు సరఫరాకు దేశాన్ని ఈ క్రింది 7 మండలాలుగా విభజించాలని ఈసమావేశంసిఫార్సుచేసింది నడమటి కనుమలు-కేరళ, మద్రాస్, మైసూరు, దక్షిణ ఆంధ్ర (2) తూర్పు కనుమలు-ఆంధ్రప్రదేశ్ ఉత్తర ప్రాంతం, ఒరిస్సా దక్షిణ ప్రాంతం, మహారాష్ట్ర తూర్పుప్రాంతం, మధ్యప్రదేశ్ మధ్య దక్షిణ ప్రాంతాలు. (3) పశ్చిమ-గుజరాత్, మహారాష్ట్ర పడమటిప్రాంతం, మధ్యప్రదేశ్ పడమటిప్రాంతం. రాజస్థాన్ దక్షిణపు కొస. (4) పడమటి హిమాలయా జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్. (5) మధ్య హిమాలయా ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ ఈశాన్యపుకొస. (6) తూర్పుహిమాలయ - బిహార్, పడమటి బెంగాల్, దామోదర వాలీ కార్పొరేషన్, ఒరిస్సా ఉత్తరప్రాంతం. (7) ఈశాన్యమండలం—అస్సాం, మణిపూర్, త్రిపుర, నీఫా, నాగభూమి.

ఈ ప్రాంతీయ మండలుల కార్యకలాపాలను సమన్వయించటం, విద్యుదుత్పత్తి అభివృద్ధి కార్యక్రమం సమర్థంగా, పొదుపుగా జరిగేటట్లు పథకాల నేయటం కేంద్రమండలి పని. ఇయా ప్రాంతీయ పథకాలను రూపొందించి నిర్వహించటం ప్రాంతీయమండలుల కర్తవ్యం రాష్ట్రప్రభుత్వాల సమ్మతితో అవి ఏర్పడతాయి.

హైదరాబాద్, ఫిబ్రవరి 24 - గవర్నరు శ్రీ శ్రీ నగేశ్ వికారాబాద్ పర్యటనకు వెళ్లారు. రాజభవన్‌కు సాయంత్రము తిరిగివస్తారు.

తెలుగు గోపాలలో చందోరీతులు

చందస్సును గూర్చిన సమస్త విషయములు సవివరముగా వ్రాయబడిన గ్రంథము. పరిశోధకులకు, పండితులకు, గ్రంథాలయాలకు ఉపయోగకరమైనది. వెల 10/- పోస్టేజి ప్రత్యేకం. బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు-1

శాపలేను

S.S.L.C. appeared or equilent విద్యార్థులకు విద్యార్థులకు నెలకురు. 120 మొదలు 225 వరకు జీతములు గల టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, ఆఫీస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను టైపింగ్ ఇవ్వబడు. వివరములకు 50 న. పై. ఎం. టి. వంపవలెను.
Principal, U. T. T. College, Arundelpet, Guntur-2.

ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివు బ్యాంక్ లిమిటెడ్.,

పో. బా. నం. 372 : : బకింగ్‌హాంపేట, విజయవాడ-2.

ఆంధ్రప్రదేశ్‌లోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులద్వారా అన్ని కో-ఆపరేటివులకు సెంట్రల్ ఫైనాన్సింగు ఏజన్సీ.)

ప్రెసిడెంట్ : శ్రీ రేబాల దశరథరామరెడ్డి, ఎం.ఎల్.సి.,

అధికారం పొందిన షేరు మూలధనం	రూ. 200.00 లక్షలు
వందమీద చెల్లించిన షేరు మూలధనం	రూ. 115.45 లక్షలు
స్టాచుటరీ తదితర రిజర్వులు	రూ. 53.73 లక్షలు

మొత్తం వ్యాపార మూలధనం రు. 18 కోట్లు పైన

15-2-63 నుండి సవరింపబడిన మా ఫిక్సెడ్ డిపాజిట్ రేట్లు :

3 నెలలు	6 నెలలోపు	3¾%	24 నెలలు	36 నెలలోపు	4½%
6 ,,	12 నెలలు	4%	36 ,,	60 నెలలు	5%
12 ,,	24 నెలలు	4¼%	60 ,,	అంతకుపైన	5¼%

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము నిర్వహింపబడును.

డి. శేషగిరిరావు బి. ఏ., సి. ఏ. ఐ. బి. సెక్రటరి.

టెండరు నోటీసు

తలవలపల్లి పంచాయితీ (పశ్చిమ గోదావరి జిల్లా)

ఈ దిగువ కనుపరచిన వివరములు గల పనులకు సీలు వేసిన టెండర్లు 28-2-63 తేదీ ఉ॥ 10 గంటలనుండి మ॥ 2 గంటలవరకు ఆ దిగువ సంతకము చేసినవారిచే తీసుకొనబడి, అదేరోజు సా॥ 4 గంటలకు తెరువబడును. టెండర్లతో ధరావత్తు పొమ్ము చెల్లించి రశీదు జతపర్చవలెను. భాయవర్చుటలో సర్వాధికారములు ప్రెసిడెంటుగారికి గలదు. వివరములు ఆఫీసు పనిచేయు సమయములలో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	చెల్లించవలసిన ధరావత్తు
		రు.	రు.
1.	హరిజనవాడ రోడ్డు లగాయతు వూర చెర్వు సావంచాల, రేవుపలుకు క్వారీ రబ్బిష్ చేయుట	2,000/-	100/-
2	వూర చెర్వుగట్టు మరమ్మతుచేయుట మట్టిపని...	900/-	45/-
3	పంచనీళ్ళ సుయ్యికి చుట్టూయున్న పశ్లెము మరమ్మత్తు చేయుట	400/-	25/-
4	పూలపల్లిలో సందుకు క్వారీ రబ్బిష్ వేయుట ...	250/-	15/-
5	పూలాదెర్వు రోడ్డుకు తూరల బిగించుట ...	400/-	20/-
6.	పంగడు గుంట వుంత మట్టి రోడ్డు పోయుట ...	2,000/-	100/-

కలపలపల్లి, 20-2-63 — ముళ్ళపూడి నారాయణమూర్తి, ప్రెసిడెంటు, గ్రామ పంచాయతీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు యల్.యస్. ఫారములో 'ఏ' క్లాసు కంట్రాక్టర్ల వద్దనుండి శ్రీ విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో 22-3-1963 తేదీ సా॥ 4 గంటలవరకూ తీసుకొనబడును.

వ. నెం	పని పేరు	ప్రథమ ధరావతు	అదనపు ధరావతు	టెండరు ఫారముల ఖరీదు
		రు.	రు.	రు. నపై
1.	బాపట్ల వ్యవసాయకళాశాలలో ప్రీప్రొఫెషనల్ పథకము క్రింద విద్యార్థులకు 'ఎక్స్' టైపు వసతిగృహము కట్టుట.	11,500/-	11,500/-	15-30
2.	బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు పథకము క్రింద విద్యార్థులకు 'ఎక్స్' టైపు వసతి గృహము కట్టుట	11,500/-	11,500/-	15-30

టెండరు ఫారముంకొరకు దరఖాస్తు పెట్టుకొనుటకు ఆఖరు తేదీ 15-3-1963 దరఖాస్తులు విజయవాడ సర్కిలు సూపరింటెండింగు యింజనీరువారి వద్దనలు అసిస్టెంటు వారికి పంపవలెను.

విజయవాడ — (సం) ఎన్. సుబ్బారావు, సూపరింటెండింగు ఇంజనీరు, విజయవాడ సర్కిల్.

విజయవాడ ఆంధ్ర జింఖానా క్లబ్‌వారు టెన్నిస్, టేబిల్ టెన్నిస్, బిలియర్డ్స్, కాంట్రాక్ట్ బ్రిడ్జిలలో ఈస్ట్‌కోస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంటును నిర్వహించారు నిర్వాహకులు, కృష్ణా కలక్టర్ శ్రీ కరీం మునిసిపల్ ఛైర్మన్ అబ్దుల్ ఖుద్దూస్, శ్రీ జి. ఎస్. రాజు. ఇంకా క్లబ్ సభ్యులు పోటీదార్లు పై చిత్రంలో కలరు.

శీర్షికలు

దేశరక్షణలో కీడుల ప్రధానం: శ్రీ నగేశ్ హితవు

హైదరాబాద్, ఫిబ్రవరి 25: భారత సరిహద్దులలో నడుమజిగి వున్న తరుణంలో దేశం యుద్ధ సన్నద్ధం కావడానికి ప్రజలు తమ బాధ్యత వహించవలసి వున్నదని, ప్రజలను కార్యోన్ముఖులను చెయ్యడంలో ఉపాధ్యాయులు, విద్యాసంస్థలలోని ఇతర సిబ్బంది ప్రముఖ పాత్ర వహించగలరని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ ఎన్. ఎమ్. శ్రీ నగేశ్ నిన్న సాయంకాల మిక్కడి గగన్ మహల్ గ్రౌండ్స్‌లో ఎఫ్లెటిక్ పోటీలను అధ్యక్షత వహించిన సందర్భంలో వక్కాణించారు.

మానసిక, శారీరక శక్తులవృద్ధికి క్రీడలు ఎలా ఉపకరించగలవో గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆధునికయుగంలో యుద్ధం అటో యిటో పూర్తిగా తేల్చివేసేదికాబట్టి యుద్ధ సన్నాహాలు కూడా అదే ప్రాతిపదికపై జరగాలన్నారు.

బ్రదర్స్ ఆఫ్ సెయింట్ గ్రేబెల్, నాలుగు పాఠశాలలకు కలిపి మొట్టమొదటిసారి ఎఫ్లెటిక్ పోటీలను నిర్వహించారు.

విద్యారంగంలోనేకాక క్రీడారంగంలోకూడా ఈ సంస్థలు చేస్తున్న కృషిని గవర్నర్ ప్రస్తుతించారు.

సెయింట్ పాల్స్ హైస్కూలు ప్రిన్సిపాల్, ఎఫ్లెటిక్ పోటీల సెక్రటరీ రెవరెండ్ బ్రదర్ స్టానిస్లాస్ క్రీడా నివేదిక అందజేశారు.

చాంపియన్‌షిప్‌ల వివరమిది:

వ్యక్తి: ఫిల్డ్ డిసిప్లిన్ (అల్ సెయింట్స్ హైస్కూలు).

లిటిల్ ఫ్లవర్ స్కూలు: సబ్ జూనియర్స్ షిల్డ్.

శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్ ఆహ్వానమేరకు వచ్చి పోటీలను తిలకించారు.

ఆంధ్ర సైక్లింగ్ పోటీల సమాప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 25: రాష్ట్ర శాఖ మంత్రి నవాబ్ మీర్ మహమ్మద్ అలీఖాన్ నిన్న నిక్కడ ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్స్ విజేతలకు బహుమతులు అందజేశారు.

నిన్న ప్రకటించగా మిగిలిన పోటీల ఫలితాలివి:

సీనియర్లు 6 మైళ్ళు (1) వి. జగన్నాథం (ఆర్. ఆర్. సి)-15 నిమిషాలు 24 సెకండులు (2) ఎర్నెస్ట్ థామ్ (ఆర్. ఆర్. సి) (3) మన్‌సింగ్ దర్శిసింగ్ (ఎ. ఇ. ఎఫ్, హాకీమ్‌పేట).

జూనియర్లు: బాలురు—3 మైళ్లు—(1) హుస్సేని (శాలబండ)—ఆరు నిమిషాలు 55 సెకండులు (2) ఎమ్. కృష్ణారావు (సైఎమ్ సి: ఏ, హైదరాబాద్), (3) ముంతాజ్ అహమ్మద్ (ఎన్. ఎస్ ఎఫ్. వర్కర్‌నగర్).

బాలికలు: బూడ. మైళ్లు—(1) రహతు న్నీసా (మునిసిపల్ గ్రౌండ్స్ మలక్‌పేట్లబ్)—8 ని. 23 సె. (2) లేనాజహాని (ముంక్‌పేట్లక్లబ్) (3) జబీర్‌కోల్ శాలిబండ సైక్లింగ్ క్లబ్

మహేంద్ర వెంకటేష్ ప్రతిభ

కలకత్తా, ఫిబ్రవరి 24 హైదరాబాద్‌తో జరుగుతున్న రంజీట్రోఫీ జాతీయ క్రికెట్ పోటీలో బెంగాల్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సంపాదించింది.

హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్ ముగిట్సో కొంత తడబడుతున్న మహేంద్రకుమార్ (70—నాట్ ఔట్); వెంకటేష్ (45) ప్రజ్ఞవల్ల బెంగాల్‌కు 25 పరుగుల ఎడంలోకి రాగలిగింది:

మూడవ రోజు పోటీ ముగిసేసరికి స్కోరు యిలా వుంది.

బెంగాల్ మొదట ఇన్నింగ్స్-386.

హైదరాబాద్: మొదటి ఇన్నింగ్స్-361. సబీర్-16, అబిద్‌అలీ-20, బేగ్-53, జయసింహ 65, అబ్దుల్ మోహన్-25, వెంకటేష్-45, మహేంద్రకుమార్ (నాట్ కాలేదు) 70; ప్రేమ్‌కుమార్-16, జయరావ్-10, గిల్‌క్రిస్ట్-0, పాక్-12, ఎక్స్‌ట్రాలు 29, కింగ్ 146 పరుగులకు ఐదు వికెట్లు నష్టపరిచారు).

బెంగాల్: రెండవ ఇన్నింగ్స్—ఐదు వికెట్లకు 103 (గిల్‌క్రిస్ట్ 73 పరుగులకు మూడు వికెట్లు).

పుస్తకములు

తెలుగు, హిందీ స్వయంశిక్ష; ఇతరుల సహాయం లేకనే హిందీ చదువను, వ్రాయను, మాట్లాడను, అతి సులభంగా నేర్చుకొనవచ్చు. వెల రూ. 4-50. పోస్టు కర్చులు 0-85. జగన్నాథ్ & కో, పి.బి. 1859, మద్రాస్-1

పిఠాపురం మునిసిపాలిటీ ప్రకటన

1963 64 సం.నకు పిఠాపురం మున్సిపాలిటీ ఆధీనములో నున్న మార్కెట్టులు, కార్టుస్టాండులు, కమేళాలు, 270 సెక్షను క్రింద రోడ్డు మార్జినులలోను సుంకములు వసూలు చేసుకొను హక్కులున్నూ, రోజువారీ మార్కెట్టులోని కొట్టాలు, బస్సు స్టాండులోని కాఫీ హోటలు వగైరా హక్కులు మునిసిపల్ ఆఫీసునందు కమీషనరుగారిచేగాని, అధికారం పొందిన మరియొకరిచేగాని 12-3-63 తేదీ మధ్యాహ్నం 1 గం. లగాయతు బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు, ఆఫీసు పనిచేయు వేళలయందు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, పిఠాపురం. | ఎం. శోభనాద్రిరావు, ఇన్‌చార్జి కమీషనరు.

వేలం నోటీసు

శ్రీ శ్రీ శ్రీ విజయనగరం మహారాజా పూసపాటి నిజయరామ గజపతిరాజు మహారాజు మన్యసులాను బహద్దరువారి తాలూకా విజయనగరంలో వుండుకున్న ప్రిన్సు ఆఫ్ వేల్సు మార్కెట్టులోనున్నూ యిందులో జతపరచిన షెడ్యూలులో వివరించిన శ్రీ మహారాజావారి భావీస్థలములయందున్నూ ప్రవేశించే బండ్లకున్నూ అమ్మకం నిమిత్తం వచ్చే యావత్తు సామానులు, పశువులు, దినుసులు, కూరలు, పళ్ళు వగైరాలు షెడ్యూలు దాఖలా రేట్ల ప్రకారం తే 1-4-63 దీ ంగాయతూ తే 31-3-66 దీ వరకూ బాగంలో వసూలు చేసుకొనే హక్కు కోటలో శ్రీ దివానుగారి ఆఫీసులో తే 6-3-63 దీ మధ్యాహ్నం 3 గంటలనుండి శ్రీ దివానుగారు వేలం నేయుదురు. గనుక వేలంలో పాడదలచినవారు హాజరు కావలసును. పాడదలచినవారు పాట షరతులు, ప్లాసులు, రేట్లు వగైరాలు, మార్కెట్టు ఆఫీసులోగాని, శ్రీ దివానుగారి ఆఫీసులోగాని చూడవచ్చును. (సం) బి. చిరంజీవిరావు, మార్కెట్టు సూపరింటెండెంటు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, ఫిబ్రవరి 27

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 ప్రస్తుతాంశం 7-20 వార్తాబృందము 7-30 శాస్త్రీయ సంగీతము 8-15 దేశభక్తి పాటలు 8-30 ఎమ్. కేశవరావు సయోలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు బాలికని సమ్మేళనము 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం: స్త్రీల కార్యక్రమము 1-30 ఎస్. బి. దేశాపాండే ఖయాల్ 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వికటనలు 6-05 ప్రాం. వా. 6-20 కన్నడ శ్రోతలకు 7-15 అదాన్ ప్రదాన్ ఉర్దూ 7-25 ప్రముఖ్ కవి హిందీ ప్రసంగం 7-30 ఉ. వా. చీస్‌కీ కూటనీతి (హిందీ సంగీతం) 7-30 8-00 సమాంతర దేశీయ (నాటిక) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-55 నేటి ప్రసంగము. 9-15 ఢిల్లీనుండి రిలే 9-30 ఆంగ్ల ప్రసంగము 9-45 సుగం సంగీత్ 10-00 ఎస్. బి. దేశాపాండే: ఖయాల్ 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)
(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)
8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)
మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 వేణువు, నిలయ విద్యాసుడు 12-30 ఎ వలె 2-00 వాతావరణసూచన 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)
సా॥ 6-00 ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంస్కృత నాటిక (విజయవాడ నుండి రిలే) 8-00 ఎ వలె 10-00 సంగీతామృతం: అలత్తూల్ సోదరులు, 10-30 ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 దేశభక్తి గీతాలు 7-30 ఎస్. నరసింహులు 8-15 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నత పాఠశాలలు (హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారతదేశము. చెకోస్లోవేకియా కు 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళాసమాజము (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 లలితగీతం: ఎ. సీత, ఎ. సత్యవతి 1-40 హిం. వా. 2-00 నాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 అమాత్యపదవి రెండవభాగం (సంస్కృతం) విశాఖదత్తుని. 'ముద్రారాక్షసం' ఆధారముగా రేడియో అనుసరణ: అవధానం చంద్రశేఖరశర్మ 8-00 నాటిక (హైదరాబాద్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 విలువ సంగీతం 8-45 ఆంగ్ల కార్యక్రమం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 (ఢిల్లీ నుండి రిలే) 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 లలిత సంగీతం: ఎ. సీత, ఎ. సత్యవతి 10-00 కె. రంగస్వామి 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుర్పాల్‌రాగ్ 7-00 తమిళ్‌వాక్కు మతిగ్రంథ పఠనం 7-05 వాద్యసంగీతం 7-10 నేటికార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 శెయిది కురిప్పగల్ 7-35 ఎస్ ఎల్ వసంలకుమారి 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 పెణ్ణాలగం (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా 1-50 వాతావరణ సూచన. 2-00 త. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎన్. రంగసాయికి: వీణ 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళము) 7-15 త. వా 7-30 శెయిది అరంగం 7-45 తిరుచి వలె 8-00 కడలూర్ ఎస్. సుబ్రహ్మణ్యం 8-30 ఆంగ్ల కార్యక్రమం 8-45 బి వలె 8-55 వాద్యసంగీతం 9-00 భక్తిపాటలు బి. లీలావతి 9-30 పరంజావలి టి. బృందం టి. ముక్త 9-45 సాహిత్యోపన్యాసం అమృతానందయోగి 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వలె 7-35 మణిత్రిరునాడు తమిళ రూపకం 7-50 దేశభక్తి పాటలు 8-15 ప్రసారసమాప్తి.

(211.3, 49.30 మీ.)
మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వలె 1-కదంబం 1-40 గీత మంజరి 2-00 మధురగీతము 2-10 ఎ వలె 2-40 ప్రసారసమాప్తి.

(211.3, 60.98 మీ.)
సా॥ 5-30 పాశ్చాత్యసంగీతము 6-ఎ వలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 కదంబం 7-15 బృందగానం 7-30 సంగీతమాల 7-45 నిజ్జానవీధులు సమీక్ష 8-00 సమాంతర రేఖలు: నాటిక (హైదరాబాద్‌నుండి రిలే) 8-30 లలితాగాన 8-55 నేటిముఖ్యాంశాలు 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-45 పాశ్చాత్య సంగీతము 10-35 ప్రసారసమాప్తి.

రాష్ట్రవార్తలు

శ్రీ సంజీవయ్య జన్మదినోత్సవం

బందిరు, చీరాల ఫలలో ప్రశంస

చీరాల, ఫిబ్రవరి 21: అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీదామోదరం సంజీవయ్యగారి 43 వ జన్మదినోత్సవం యీ నెల 15వ తేదీన సరాడంబరంగా జరుపబడినది. పునుబంధి రలో శ్రీ అక్కిలి కోటయ్య అధ్యక్షతన సభ జరుపబడినది. శ్రీ సంజీవయ్య పోటోకు పూలమాలలువేసి సభారంభించగా వుంచారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రాజు కృష్ణమయ్య 14 వ తేదీ ప్రముఖ్యాన్ని వివరించారు. శ్రీయుతులు వేమవరపు సింకసేషయ్య, ఎస్. బెంజిమన్, గొట్టిపాటి లక్ష్మణరావు, సంగులపాలు, ఎక్కయ్యగార్లు మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య పేదవట్ట, కార్యకర్తలపట్ల ప్రదర్శించు ప్రేమాభిమానాలను ప్రశంసించారు.

"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపదవి నందుకుని, నేడు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షపీఠాన్ని అలంకరించి, చిన్న వయసులోనే యావద్భారతావనిలో అదర్శ పాయుడైన, పతితజనుల సతితమను చాటిన ప్రజ్ఞావంతుడు శ్రీ సంజీవయ్య. లోజ్య బాపూజీకన్న కలలు కంటలగాని నిరూపించిన ఆదర్శ పురుషుడు. ఇలాంటి ప్రియతమ నాయకునికి భవిష్యత్‌లో యింకా ఉన్నత పదవులు లభించాలని, భగవంతుడు వారికి ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రసాదించాలని ప్రార్థిస్తూ" సమావేశం తీర్మానించింది.

బందరులో సా॥ 14 వ తేదీన ఉపాధ్యాయులు, పండితుల సంఘంవారు శ్రీ పి. వి. వెంకట లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన శ్రీ సంజీవయ్య జన్మదినోత్సవం జరిపారు.

ప్రపంచపక్షల దృష్టిని నాకర్షించి, చిన్న వయస్సున అఖిలభారత కాంగ్రెసు సంస్థాధిపత్యమునొంది, చైనా దుండగముల నవలోకించి భారతదేశంలో పర్యటించి ప్రజానీకమునకు అమితోత్సాహ వీరత్వము నొసగుచున్న శ్రీ సంజీవయ్యకు సమస్తశక్తుల నీయవలసిందిగా సదస్యులు దైవప్రార్థన చేశారు.

హిందీలో ప్రత్యేక పరీక్ష

ఒంగోలు ఎస్.జి.టి.ల విజ్ఞప్తి

ఒంగోలు, ఫిబ్రవరి 19: ఒంగోలు తాలూకా ఎస్. జి. టి. సంఘం సభ్యులు యిటీవల శ్రీ పి. వి. సుబ్బారావు అధ్యక్షతన సమావేశమై, ద్వితీయభాష హిందీలో స్పెషల్ టెస్టు పాసవడానికి వ్యవధిని మరో 3 సంవత్సరాలు పెంచవలసిందిగాను, ప్రత్యేక తరగతులను నిర్వహించ వలసిందిగాను ప్రభుత్వానికి విజ్ఞప్తి కెయులకు తీర్మానించారు. నూతన సంవత్సరానికి క్రిందివారితో కార్యవర్గం ఎన్నుకోబడినది: శ్రీయుతులు పి. వి. సుబ్బారావు (అధ్యక్షుడు), ఆర్. రాధాకృష్ణమూర్తి (ఉపాధ్యక్షుడు), కె. ఎన్. (వకాశరావు (కార్యదర్శి), ఆర్. వి. రామారావు (స. కార్యదర్శి), పి. వి. రమణారావు (కోశాధికారి) శ్రీ మహాదేవన్ వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

వ్యభిచారిణులకు జరిమానాలు

ఒంగోలు, ఫిబ్రవరి 21: పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రాజశేఖర రెడ్డి సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. సుబ్బారావుగార్ల సహాయంతో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. సత్యనారాయణ వ్యభిచార గృహాలపై దాడి జరిపి 14 మంది వ్యభిచారిణులను అరెస్టు చేశారు. వారిని అదనపు మున్సిఫుమేజిస్ట్రేటు ఎదుట హాజరుపరచగా ఒక్కొక్కరికి రు 25 లు॥ న మేజిస్ట్రేటు జరిమానా విధించారు. (స్వ. వి.)

సహకార అధికారులపై విసదలలో దౌర్జన్యం

పంచాయతీ అధ్యక్షునితో సహా ముగ్గురి అరెస్టు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 24; వినదల సహకారసంఘం ఎన్నికలు జరపటానికి గుంటూరు నుండి విసద కు వస్తున్న సహకార శాఖాధికారులపై గ్రామం శివార్లలో దాడిజరిపి కత్తిని చూపి బెదిరించి రికార్డులు లాక్కొన్న నేరారోపణతో నిన్న తాలూకా పోలీసులు విసదల పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. వట్టాభి రామయ్యను మరో ఇద్దరిని అరెస్టుచేశారు. స్థానిక మేజిస్ట్రేటు వారిని జామీనుపై విడుదల చేయటానికి నిరాకరించారు.

నర్సిపట్నం డివిజన్ ఉత్తమ పంచాయతీలు

హైదరాబాదు, ఫిబ్రవరి 23: విశాఖపట్నం జిల్లా నర్సిపట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలో ఈ క్రింది పంచాయతీలను ఉత్తమ పంచాయతీలుగా నిర్ణయించారు. పెద్దిపాలెం, పై. డి. అగ్రహారం, లింగాపురం, పాయకరావుపేట, దార్లపూడి, మామిడాడ, పాలికొలను. ఒక్కొక్క పంచాయతీకు 1000లు బహుమతి ఇస్తారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 - శ్రీ కొత్తూరు నీలయ్య, ఉస్మానియా మార్కెట్ హైదరాబాదు.

వరంగల్ సూపర్ ఫైన్	80/81
1. సన్నబియ్యం	80 81
2. దొడ్డుబియ్యం	40/49
3. అక్కులు బియ్యం	40 49
4. సంబరు 19 బియ్యం	50,54
5. గొ బియ్యం	
6. నెం. 24 బియ్యం	64/65
7. ఎస్ కె. కె. బియ్యం	62/63
8. జనుము బియ్యం	49 58
9. కె. 12 బియ్యం	62/63
10. ఢిల్లీ బోగల బియ్యం	60/61
11. తెల్ల జొన్నలు	37/39
12. దాష్టి జొన్నలు	26/31
13. పచ్చ జొన్నలు	32/34.50
14. పప్పు	138/140
15. పెసలు	47/53
16. శనగలు	39/43
17. కందులు	39/42
18. మినుములు	59/64
19. అలసంకలు	
20. శనగలు	38.75/39
21. ఉలవలు	24.50/25
22. బెల్లము	53.50/60
23. మిరప	135/173
24. చింతపండు	45/67
25. ఉల్లిగడ్డ	24/30
26. గోధుమలు	55/65
27. ఎర్ర గోధుమలు	
28. ఒక్క గోధుమలు	
29. కనుమలు	46/47
30. నువ్వులు	95/115
31. ఇలాతి పలుకు చిన్నవి	64/68
32. ఇలాతి పప్పు పెద్దది	90/92
33. ఆముదాలు	57/59
34. పత్తి గింజలు	35.75/37
35. నూనె	15.50
36

పాశ్చాత్యరాజ్యాలతో చిరంతన సఖ్యాన్ని సంపాదించుకోవాలి

రాజాజీ ఉదాటన: సువర్ణ నియంత్రణం భారత ధర్మానికే విరుద్ధమని హెచ్చరిక

మదరాస్, ఫిబ్రవరి 25:

ఏమైనప్పటికి తటస్థవిధానానికే అంటిపెట్టుకొని వుండాలని ప్రభుత్వం కోనుతున్న దిశాబట్టి, వారసత్వపు ప్రజలమీద అణగారిపోయే సన్నలభారం విధిస్తున్నారని శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి నిన్న సాయంత్రం సాల్క్ జాన్‌లో కింద స్వాని దేవాలయంవద్ద చి బహిరంగసభలో ప్రసంగిస్తూ వివరించారు.

సువర్ణ నియంత్రణ నిబంధనలు 'అవ్యాయము, అక్రమము' అని పేర్కొంటూ, అత్యంత ప్రధానమైన భారత ధర్మము, సంస్కృతి, నాగరికతలకు అవిరోధమనీ,కాబట్టి వాటిని తక్షణం ఉపసంహరించాలనీగూడా ఆయన కోరారు.

మిక్కిలి గురుతరమైన యీకొత్త పన్నుల భారాన్ని ప్రజలు భరించజాలరనీ, యీ అధిక పన్నుల ఆవశ్యకతను తొలగించి వేయుగల, అమెరికా బ్రిటన్‌లాంటి మహాత్మరమైన పాశ్చాత్య రాజ్యాల చిరంతన సఖ్యాన్ని భారతదేశం అర్థించాలనీ ఆయన సూచించారు.

నేటి పొదుపు దురవస్థను రిక్షావాగేవాని స్థితికి పోలుస్తూ రిక్షావాగేవాడు రోజంతా శ్రమపడి ఒకరూపాయి ఆర్జిస్తాడని, ఇంటికు యింటికివచ్చి చూచుకొనే నరికి అది పూటా రూపాయి కావటం చూచి నిరాశతో కుప్పకూలిపోతాడనీ ఆజున అన్నారు. భారతదేశంలో సాధించబడిన స్వాతంత్ర్యం యీనాడు నిరుపయోగమై పోయిందంటూ అది, పదహారు 'పూటా' అణాలకు మించి మరేమీ కాదన్నారు.

చైనీయులను పెద్దపులికి పోల్చి రాజాజీ యింకా యీ విధంగా చెప్పారు· "ఆపెద్ద పులి ఒక గ్రామంమీదపడి కొన్ని మేకలను చంపుకొనిపోయింది· అయితే అది యింకా ఆ చుట్టుపట్లనే పొంచివుంటూ మరి కొన్నిటినిగూడా కబళించటానికి సమయంకోసం కాచుకొనుంది. అలాంటి సమయంలో భారతదేశం చురుకుగా వ్యవహరిస్తూ బ్రిటన్, అమెరికాలాంటి బలిష్ఠమైన దేశాలనుంచి ఉదారమైన లోన్లు పొందుటను, ఈసారి దాడి జరిగే పక్షంలో మరింత సహాయం చేస్తామనే హామీలను సంపాదించాలి. అధికారంలో ఉన్నవారు, యీ రెండు దేశాల పట్లగల 'అపహిమ్మత'ను తొలగించుకోవాలి. భారతస్వాతంత్ర్య రక్షణకు యిది చాల ప్రధానము."

అధికుంఠాలు

"విధించదగిన పన్ను లేవీ యిక మిగలనందువల్ల, యిప్పుడున్నపన్నులమీదనే అధికుంఠాలు (సర్‌చార్జి) విధిస్తున్నారు. ఇదివరలో విధించినవన్నులు తక్కువైననేమీకావు. (ప్రజలుదరిద్రులై కష్టదశతో అలమటించిపోయేటట్లయితే అంతటి బలిష్ఠమైన శత్రువును దృఢంగా ఎదుర్కొనగలగటం ఎట్లా సాధ్యం అవుతుంది?" అని రాజాజీ (పశ్నించారు·

సువర్ణనియంత్రణను (పస్తావించి ఆయన యింకా యిలా చెప్పారు. "పాలలో నీళ్లు కలుపుతున్నపాలమనిషి దోషిగానిర్ణయిమ్మన్నారు. కోర్టుల్లో శిక్షగూడా విధిస్తున్నారు. బంగారాన్నికొనీ,దాచటం యిప్పుడు సుగుణంగా భావించబడుతున్నది. దేశజనాభాలో సగంభాగం స్త్రీలు. ఇకమీద జరిగే ఎన్నికల్లో స్త్రీలు కాంగ్రెస్‌కు ఓటు చేస్తారనే (ప్రభుత్వము ఆశిస్తున్నదా? స్త్రీలు ఆభరణాలు ధరించాలని మన ధర్మం చెబుతున్నది. తాళి, బంగారంతో తయారు కావాలని ఆదేశిస్తున్నది. నేడు అవల్లోఉన్న ధార్మిక, సాంస్కృతిక వ్యవస్థను మార్చివేయటం శుద్ధతప్పు.

సువర్ణ నియంత్రణ నిబంధనలు అవ్యాయం. తప్పు. భారతదేశంయొక్కధర్మము, సంస్కృతి, నాగరికతలకు అవి విరుద్ధం· వాటిని తక్షణం ఉపసంహరించాలి. అని (శీ రాజగోపాలాచారి కోరారు.

బంగారపు వ్యాపారం చేసుకుంటున్న వారికి నేడు తటస్థించింది రేపు యింకో వ్యాపారస్థులకు తటస్థించవచ్చునని కాబట్టి వ్యాపారస్థులంతా సమైక్యంగా ఉండాలని రాజాజీ ఉద్బోధించారు. సువర్ణ నియంత్రణ నిబంధనల లక్ష్యం నెరవేరదనీ పైగా దొంగవ్యాపారం పెరుగుతుందనీ అయన చెప్పారు. (పచారంలో లేకుండా చాటుమాటులకు పోయే బంగారం యొక్క అసలు ధర మరింత హెచ్చుగుండన్నారు.

తాను యిటీవం రాడిన "14 పన్నెండు (ప్రభుత్వము" మొదలైన కొన్ని (ప్రయోగాలు విపర్యయాలు లోనైనవయంటూ, తీవ్ర విచారంతో అలాంటి (ప్రయోగాలు వాడగనీ, రాజాజీ తెలిపారు. "సువర్ణ నియంత్రణ నిబంధనలు (ప్రభుత్వం ఉపసంహరించకుండా పోతే నేను కోపంతో అన్న యీ మాటలను గూడా ఉపసంహరించుకుంటాను" అన్నారు.

సువర్ణ నియంత్రణ నిబంధనలను (ప్రతిఘటిస్తూ (ప్రముఖులు సి. గోపాల్, యస్. యస్. మరియుసామి, పిరబిన్ను చెట్టియార్, ఆ. యం. నంతోషం, యస్. యస్. పరదారాజ (ప్రసంగాలు చేశారు.

సభకు శ్రీ సి. గోపాల్ అధ్యక్షత వహించారు.

మంచి నాణ్యమైన ఫర్నిచరుకు
CROMELLIE MANUFACTURING
ట్యూబులర్ ఫోల్డింగ్ ఫర్నిచరును కొనండి

తూర్పు పాకిస్తాన్

కరాచీ ఔదాసీన్యం

ఢాకా, ఫిబ్రవరి 24: పాకిస్తాన్‌కు అమెరికా ఇచ్చిన 1400 మిలియన్‌ల డాలర్ల సహాయంలోను 222 మిలియన్‌ల డాలర్లను మాత్రమె పాక్ (ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌లో ఖర్చుపెట్టినట్లు 'పాకిస్తాన్ అబ్జర్వర్' అనే ఒక స్థానిక దినపత్రిక వ్రాసింది.

ఈ సమయంలో 400 మిలియన్‌ల మొత్తం పశ్చిమ పాకిస్తాన్‌లోని సింధూలోయ (ప్రాజెక్టు క్రింద ఖర్చవుతున్నదనిగూడా ఈ పత్రిక తెలియజేస్తున్నది:

1961-62 లో పరిస్థితులు కొంచెం మెరుగుపడినా, అప్పటినుంచి అమెరికా సహాయాన్ని గూర్చి వివరాలు తెలియరావడం లేదని ఈ విషయంలో పూర్వం జరిగిన అవకతవకలను నివారించడం ఎట్లాకో పెద్ద సమస్య అయిపోయింది గూడా ఈ పత్రిక వ్రాస్తున్నది.

భారత్‌లోని అమెరికన్ కంపెనీలకు సహాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 24: భారతదేశంలో అమెరికా తాలూకు కంపెనీకు అంతర్జాతీయ అభివృద్ధి నిధినుంచి 60 లక్షల రూపాయలపై చిలుకు సహాయం మంజూరు చేయబడింది. భారత్‌కు అమెరికా ఇచ్చిన ఆహారధాన్యాల తాలూకు సహాయ మొత్తంనుంచి ఈమొత్తం ఈ విధంగా ఆ కంపెనీకు సమకూర్చబడుతున్నది.

(1) మెక్‌నల్లీ–బర్డ్ ఇంజనీరింగు కంపెనీ (కలకత్తా)-రు 50 లక్షలు.

(2) విక్టర్‌గాస్ కెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్–రు 7 లక్షలు 50 వేలు.

(3)వారిగ్–మరిక్ మాన్యుఫేక్చరింగ్ కంపెనీ రు 2 లక్ష 85 వేలు.

ఇరాక్‌లో కమ్యూనిస్టుల అరెస్టు

బాగ్దాద్, ఫిబ్రవరి 24. ఇరాక్ పోలీసులు నేడు ఇద్దరు కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. తుపాకి పోరాటంలో ఒకనిని హతమార్చారు.



ఢిల్లీ విజ్ఞానభవనంలో జరిగిన గుండె, ఊపిరితిత్తులవ్యాధులకు సంబంధించిన అంతర్జాతీయ నిపుణులసభకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు.

కాశ్మీర్ వివాదం:

కలకత్తా చర్చలే కడపటివి; రాజీ లేకపోతే తిరిగి సభ లేదని భుట్టో

భారత్ కొత్త సూచనలు చెయ్యాలని వివరణ: కరాచీ పోకడలపై ఢిల్లీ, లండన్, వాషింగ్టన్‌ల ఖండన

కలకత్తా, ఫిబ్రవరి 25:

కాశ్మీర్‌పై మంత్రులస్థాయిలో భారత్ – పాకిస్తాన్‌ల మధ్య జరుగగల చర్చలలో కలకత్తావే కట్టకడపటివని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో గతరాత్రి ఇక్కడ ప్రకటించారు.

చైనా–పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికపై బుధ, గురు వారాలలో సంతకం చెయ్యడం నిమిత్తం నిన్న సాయంకాలం కరాచీనుంచి ఐదుగురు సభ్యులకల (ప్రతినిధివర్గ మొకటి పెకింగ్‌కు బయలుదేరింది. శ్రీ భుట్టో దీనికి నాయకుడు. మంగళవారంనాడు వీరు పెకింగ్ చేరుతారు.

గతరాత్రి వారి విమానం డమ్‌డమ్‌లో ఆగినప్పుడు విలేఖరులు శ్రీ భుట్టోను కలుసుకోగా మార్చి 12 వ తేదీనుంచి భారత్, పాకిస్తాన్‌లమధ్య (ప్రారంభంకాగల నాల్గవ విడత చర్చలే కడపటివని, అప్పుడు పరిష్కారమార్గం కనుగొనబడకపోతే మళ్ళీ మంతనాలు సాగించే ఉద్దేశం పాకిస్తాన్‌కులేదని ఆయన విశదపరిచారు.

చైనాలోని సింకియాంగ్ రాష్ట్రం, పాక్ ఆక్రమిత కాశ్మీర్ పర్వతప్రాంతం సరిహద్దును చైనా–పాక్ ఒడంబడిక నిర్ణయించబోతున్నది.

"ఒడంబడిక తాత్కాలికం"

ఇంతకుముందు, కరాచీలో, శ్రీ భుట్టో విలేఖరులతో ముచ్చటిస్తూ పెకింగ్ ఒప్పందం తాత్కాలికమైనదని, భారత్‌లో కాశ్మీర్ వివాదం పరిష్కారమయ్యేవరకు అమలులో వుండగలదని అన్నారు.

వివాదం తేలిపోయినమీదట, కాశ్మీర్‌పై ఎవరికి సార్వభౌమాధికారంవుంటే వారు తిరిగి సంప్రతింపులకు ఉపక్రమించగలరని, పాకిస్తాన్‌కే అది సిద్ధిస్తే దేవటి ఒప్పందమే శాశ్వతమై పోగలదని అన్నారు.

ఒక (ప్రశ్నకు సమాధానమిస్తూ కాశ్మీర్ సమస్యపై అమెరికా (ప్రభుత్వపు రాజీప్రతిపాదన (ప్రసక్తే లేదన్నారు. అసలు అమెరికా నుంచి ఎటువంటి ఒత్తిడి లేనేలేదన్నారు.

ఐదారు తేదీలలో పాకిస్తాన్‌కు తిరిగి వస్తానని, అటుపిమ్మట భారత (ప్రతినిధివర్గంతో చర్చలకై కలకత్తా వెడతానని అన్నారు.

చైనా–పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం వివరాలు వెల్లడయినమీదట భారత–పాకిస్తాన్‌ల మధ్య సంప్రతింపులు, మొదట లనుకొన్న తేదీలలో ఎందుకు జరగరాదో తనకు తెలియకుండా వున్నదన్నారు.

భారత్, బ్రిటన్ అమెరికా వైఖరులు

పాకిస్తాన్‌కు స్పష్టీకరణ

కరాచీ, ఫిబ్రవరి 24: వచ్చే వారంలో పెకింగ్‌లో చైనాతో పాకిస్తాన్ చేసుకోదలచిన సరిహద్దు ఒడంబడికపట్ల భారత్, బ్రిటన్ అమెరికాలు తమ తమ అభిప్రాయాలను పాకిస్తాన్‌కు సువిదితం చేసినవి.

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి, అమెరికన్, బ్రిటిష్ దౌత్య (ప్రతినిధులు పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టోను విడివిడిగా కలుసుకొన్నారు.

నిజానికి భారత్‌కు చెందివుండి, పాకిస్తాన్ దురాక్రమణలోవున్న కాశ్మీర్ చెక్కుపై జరిగే ఒడంబడిక న్యాయశాస్త్ర బద్ధంకాబోదని పాకిస్తాన్‌కు భారత్ సుస్పష్టంచేసినేనట్లు తెలుస్తున్నది. పాకిస్తాన్ స్థితి ఇలా వున్నప్పుడు ఆ (ప్రాంతంగురించి సంప్రతింపులు జరిపే అర్హతకాని, హక్కుకాని చైనాకులేనే లేదని వికదంచేసింది.

కాశ్మీర్ సమస్యపైన దానికి సంబంధించిన ఇతర అంశాలపైన మార్చి 12 న తేదీనుంచి కలకత్తాలో భారత పాకిస్తాన్‌మంత్రులమధ్య నాల్గవ విడత చర్చలు (ప్రారంభి కాను న్న సమయంలో పాకిస్తాన్ చైనాతో ఒప్పందం పొత్తులపెట్టడాన్ని అమెరికా, బ్రిటన్‌లు నిరసించినట్లు తెలుస్తున్నది. కరాచీ చర్యకు ఈ దేశాల దౌత్యప్రతినిధులు ఆందోళన (ప్రకటించారట.

అమెరికా, బ్రిటన్‌లే కాశ్మీర్ సమస్యను సంప్రతింపులద్వారా పరిష్కరించడానికి పూనికపహించిన విషయంపాలకులకు నిదితమే. ఇప్పుడు పెకింగ్‌ఒడంబడికవల్ల భారత (ప్రతినిధుల కార్యభారం క్లిష్టతరం కాగలదని వీరు కలవరపడుతున్నారు.

ఏవరేమి అనుకొన్నా చైనాతో ఒడంబడికకే పాకిస్తాన్ తుదిసారి నిర్ణయించినందువల్ల భారత్‌తో చర్చల పర్యవసానంపై పాకిస్తాన్ ఆశలు వదులు కొన్నదని అనుకొంటున్నారు.

ఇంత జరిగికూడా కలకత్తా చర్చలకు భుట్టో రాదలచడంలోఅనలు ఉద్దేశం భారత్‌తో చర్చల నైపుణ్యం పాపం తనపై పడకుండా కాపాడుకోడమని అభిజ్ఞ వరి.లకులు వ్యాఖ్యానిస్తున్నారు.

కలకత్తాలో అసలు చర్చలు జరగనివ్వకుండా చెయ్యడానికి పెకింగ్ ఒడంబడికను సాకుగా భారత్ తీసుకొంటున్నదని స్థానిక ఇంగ్లీషు పత్రిక ఒకటి అభాండంవేసింది.

భారత్–పాకిస్తాన్ చర్చల వైఫల్యంబాధ్యత భారత్‌పై త్రోసి చెయ్యడానికి పాకిస్తాన్ తగు పరిస్థితి కల్పిస్తున్నదని అనుకొంటున్నారు.

భారత్ కొత్త సూచనలు చెయ్యాలట

శ్రీ భుట్టో ఆదివారం రాత్రి డమ్ డమ్ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటించినప్పుడు కాశ్మీర్ పరిష్కారానికి పాకిస్తాన్ కొత్త సూచనలు అనేకం చేసిందని, ఇంకా కొన్ని కొత్త ఉద్దేశాలు కలిగివున్నదని చెప్పారు. భారత్ కూడా కొత్త సూచనలతో ముందుకు రాగలదని అశిస్తున్నామన్నారు.

మధ్యవర్తిత్వం

"మూడోమనిషి చర్చల్లోనికి వస్తేనే కాశ్మీర్ సమస్యను పరిష్కరించడమే పాకిస్తాన్ అభిమతం. అని విఫలమైతే మధ్యవర్తిత్వంవంటి (ప్రత్యామ్నాయ (ప్రతిపాదనలు వుండనే వున్నవి. వాటిపై మా దృక్పథంలో దాపరికమేమీ లేదు" అని శ్రీ భుట్టో అన్నారు.

చైనా-పాక్ విభేదాలు

చైనా-పాక్ సరిహద్దు ఒప్పందం నిబంధనలను వెల్లడిచెయ్యడానికి శ్రీ భుట్టో అంగీకరించలేదు. అయితే ఉభయదేశాలమధ్య స్వల్ప విభేదా లున్నవని, అవి పెకింగ్‌లో జరిగే సంప్రతింపులలో పరిష్కారంకాగలవని ఆశిస్తున్నామని పాక్ విదేశాంగమంత్రి తెలియజేశారు.

పాశ్చాత్యులపై విమర్శ

భారత్‌కు పాశ్చాత్యరాజ్యాలు సైనిక సహాయము చెయ్యడాన్ని శ్రీ భుట్టో ఖండించారు. ఈ సహాయం పెచ్చుపెరిగి పోతున్నందుకు కాశ్మీర్‌పై భారత్ – పాకిస్తాన్‌ల వివాదం ఎప్పటికలె విషమంగా వున్నప్పుడు సహాయం వృద్ధిచెయ్యడం పాకిస్తాన్‌ను కలచివేస్తున్నదని వాక్రుచ్చారు.

హెచ్చు చెరకుపంటద్వారా పంచదార అధికోత్పత్తి

ప్రతి ఫ్యాక్టరీలోను ప్రత్యేక మండలుల ఏర్పాటుకు సూచన

ఢిల్లీలో చెరకుపంట మహాసభ నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: దేశం అవసరాలను, విదేశాలకు ఎగుమతులను తట్టుకునేందుకు వీలుగా సాలుకు 40 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయ్యేవిధంగా వచ్చే 5 ఏళ్ళలో పండించవలసిన చెరకుపంటను గురించిన విధానం నిర్ణయింపబడాలని చెరకుపంట అభివృద్ధి మహాసభలో నిర్ణయింపబడింది.

ఈ మహాసభ కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ శంకర్ అధ్యక్షతను జరిగింది. ఈ సందర్భంలో ఈ మహాసభ ఇంకా ఈ క్రింది నిర్ణయాలు చేసింది. (1) స్వంతపొలాలువున్న పంచదార ఫ్యాక్టరీలు ఆ పొలాలలో కొంత భాగాన్ని మేలిరకం విత్తనాల ఉత్పత్తికి వినియోగించాలి. (2) ఇతర ప్రాంతాలలోగూడా తగినన్ని విత్తనపు తోటలను ఏర్పాటుచేసి, వాటిక్రింద పంటపొలాలనుగూడా కేటాయించాలి. (3) పంట ఎప్పుడు కోతకువచ్చేది లెక్కించి, ఆ (ప్రకారం కోతలు జరగేట్టు చూడాలి. (4) ఇప్పుడు నిర్ణయించిన కొత్త పద్ధతిని అనుసరించి కేంద్రము, రాష్ట్రాలు గూడా రైతుకు సహాయాన్ని సమకూర్చాలి.

ఈ కార్యక్రమాన్ని అమలు జరపడం విషయంలో వచ్చేఇబ్బందులను పరిహరించడానికి, వాటికి పరిహారాలు ఆలోచించడానికి పంచదార ఫ్యాక్టరీలవారు రైతులతో, యజమానులతో, చెరకు పరిశోధనాసంస్థల (ప్రతినిధులతో అభివృద్ధి సంఘాలను ఏర్పాటు చెయ్యాలని గూడా ఈ సభవారు భావిస్తున్నారు.

వెనిజులా విప్లవకారులు: (బెజిల్ ఆశయం

రియోడెజెనీరో, ఫిబ్రవరి 22 :వెనిజులా నౌక "అరోంపెగా" ను గతవారంలో పట్టుకున్న 9 మంది విప్లవకారులకు రాజకీయ ఆశ్రయాన్ని (బెజిల్ మంజూరు చేసింది. వెనిజులాకూడా వీరిని తమకు వప్పగించమని కోరలేదట.

ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అరెస్టు

అరబ్ లీగ్ బహిష్కరణకు స్వస్తి

కైరో, ఫిబ్రవరి 24: ఇరాక్ కొత్త (ప్రభుత్వానికి వ్యతిరేకంగా; కమ్యూనిస్టు వార్తావ్రాతలకు, రేడియో కొనసాగిస్తున్న ఉద్యమాలను ఇరాక్ అధ్యక్షుడు అబ్దుల్ సలామ్ అరీఫ్ నేడు ఖండించినట్లు పశ్చిమాసియా వార్తాసంస్థ (శకటించింది.

ఫిబ్రవరి 8 న విప్లవం చెలరేగిన లగాయతు దాగివుంటున్న ఇరాకీ కమ్యూనిస్టుపార్టీ (ప్రధాన కార్యదర్శి హుస్సేన్ బాదా వీని పోలీసులు కనిపెట్టి నిన్నఅరెస్టుచేశారు.

కమ్యూనిస్టు అభిమానులని అనుమానించబడిన 250 మంది వివిధ హోదాల్లోని ఉద్యోగులు పదవులనుంచి తప్పించబడ్డారు.

ఇరాక్, యికనుంచి అరబ్‌లీగ్ కార్యకలాపాలలో పాల్గొంటుంది. ఇజిప్ట్ బహిష్కారాన్ని గురిపెట్టి మార్చి అరంభంలో ఏర్పాటైన తీర్మానమూ వేశారనికి ఇరాక్ (ప్రతినిధి హామీపరుతారు.

కువైత్, అరబ్‌లీగ్‌లో చేరినతరువాత 1961 సెప్టెంబర్‌లో ఇరాక్, తీరును బహిష్కరించింది; ఈ నిర్ణయంతో దీని బహిష్కరణకు స్వస్తి చెప్పినట్లయింది.

శ్రీలంక - పాక్ వ్యాపార పప్పందం

కొలంబో, ఫిబ్రవరి 23 : సింహళం నేడు పాకిస్తాన్‌తో ఒక వ్యాపార వప్పందాన్ని చేసుకున్నది. వప్పందంపై పాకిస్తాన్ తరఫున వాణిజ్యమంత్రి శ్రీ వహీదుజ్జమాన్, సింహళము తరఫున వ్యాపారమంత్రికి శ్రీ తిరిబండా ఇల్లాంగేలానే సంతకాలు చేశారు. ఈ వప్పందముక్రింద ఈ ఏడాది సింహళదేశం పాకిస్తాన్‌కు 10,00,000 పౌండ్ల తేయాకును అమ్ముతుంది. 20,000 టన్నుల సింగీ లిడ్యుం, 4000 టన్నుల బంగారాదుంపలను పాకిస్తాన్‌వద్దనుండి కొంటుంది.

లిబియాలో తిరిగి భూకంపం

భవనాలకు తీవ్రనష్టం

బార్క్ (లిబ్యా), ఫిబ్రవరి 24: బార్క్ జిల్లాలో నేడు తిరిగి భూకంపాలు సంభవించాయి. టలిమైడ్‌లో ఇళ్లు నాశనమయ్యాయి. ఎవరూ మరణించినట్టు తెలియరాలేదు.

గురువారం సంభవించిన భూకంపంలో మరణించినవారిసంఖ్య మరొక శవం కనబడటంతో 262 కు పెరిగింది.

టలిమైడ్ 2 అడుగులలోతు సముద్రపు నీటిలో మునిగి వున్నదని ఆకారణంగా అచట ఇళ్లు కూలాయని నేటిరాత్రి బెంఘాజీలోని సహాయదళం కార్య స్థానానికి వార్త అందింది. నిరాశ్రయులైనవారికి గుడారాలలో ఆశ్రయం కల్పించారు.

అవసరమైనంతవరకు బార్స్‌లో బ్రిటిష్ సేన సహాయ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందని బ్రిటిష్ సేనాధికారులు (ప్రకటించారు.

లిబ్యాలో గురువారంనాడు సంభవించిన భూకంపం స్వల్ప పైనదేనని అమెరికా భూకంప శాస్త్రవేత్త ఫాదర్ జోసెఫ్ లింక్ వెల్లడి చేశారు. ఉత్తర ఆఫ్రికా, సమీప ప్రాచ్య దేశాల్లో భూకంపాల్లో ఎక్కువమంది మరణించటానికి కారణం రాళ్ళు, ఎండుమట్టితో చవుకబారు ఇళ్ళు నిర్మించబడటమేనని వారన్నారు.

నగల తయారీకి ఇక బంగారం లభించదు

లక్నోలో మొరార్జీ స్పష్టీకరణ

లక్నో, ఫిబ్రవరి 24:

దేశం క్లిష్టస్థితిలో వున్నందున నగలు తయారుచేయటానికి ఇక బంగారం విడుదల చేయబడదని ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్ స్పష్టం చేశారు.

ఉత్తర ప్రదేశ్ పరిశ్రమలసమితి (ప్రతినిధులు శ్రీ దేశాయ్ కలుసుకొని సువర్ణనియంత్రణం వల్ల తమకు కల్గిన కష్టనష్టాలను తెలిపే ఒక మహజరును సమర్పించారు. ఆ సందర్భంలోనే శ్రీ దేశాయ్ ఇంకా ఇట్లా అన్నట్లు ఆ (ప్రతినిధివర్గం (ప్రతినిధి ఒకరు తెల్పారు: ఇప్పుడు వర్తకులవద్ద (ప్రజలవద్ద వున్న బంగారాన్నే 14 పన్నెండు బంగారం నగలు తయారుచేయటానికి వాడుకోవాలి. ఈ రకంగా నగలు పూత పూయటానికి బంగారం దొరకదు.

బంగారానికి ధరను నిర్ణయించే ఉద్దేశం (ప్రస్తుతం లేదు. (ప్రభుత్వం పరిస్థితిని పరిశీలిస్తున్నది. అవసరంవస్తే ఆ పని కూడా చేస్తాము.

బంగారం, బంగారపు నగలు తాకట్టుపెట్టుకొని వడ్డీకి డబ్బు ఇచ్చేవారు తాకట్టు విడుదలచేయవచ్చు· ఈ లావాదేవీలపై నిర్బంధము విధించలేదు.

బంగారపు నగలని అమ్మకపు పన్ను విషయంలో కేంద్రప్రభుత్వ (ప్రమేయం ఏమీ లేదు. అది రాష్ట్రప్రభుత్వాలు సంబంధించిన విషయం.

బంగారంపై మమకారం విసర్జించాలి

బంగారంమీదా, బంగారపు నగలమీదా మమకారాన్ని (ప్రజలు విసర్జించాలని శ్రీ దేశాయ్ స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉద్బోధిస్తూ అన్నారు. సువర్ణనియంత్రణాన్ని కొద్దిమంది మినహా విశేషప్రజ హర్షించారు. పూర్వకాలంలో బంగారంమీద మమకారం వుండటం భావ్యమే. కాని ఈ కాలంలో, ముఖ్యంగా దేశం క్లిష్టస్థితిలో వున్నప్పుడు బంగారాన్ని దాచుకోవటం, మేలిమి బంగారపు జవాహిరీ అట్టి పెట్టుకోవటం అర్థంలేని పని అని ఆయన అన్నారు.

దేశాన్ని బలిష్ఠం చేసుకొనేందుకు బంగారాన్ని ఇవ్వటమేకాక, పంటలు ఎక్కువగా పండించటంద్వారానూ, పన్నులు అధికంగా చెల్లించటంద్వారానూ కూడా (ప్రజలు త్యాగాలకు సిద్ధపడాలని శ్రీ దేశాయ్ అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో పన్ను ఎగవేతలు రూపాయలు దిల్లీ మ్యాంచేసినవి, ఇతర రాష్ట్రాలలో ఇది 12 రూపాయలవరకూ వున్నదనీ, ఇక్కడ కూడా కనీసం 18 రూపాయలకైనా దీనిని క్రమంగా పెంచుకురావాలనీ ఆయన అన్నారు.

భారత్ కొత్త సూచనలు చెయ్యాలట

శ్రీ భుట్టో ఆదివారం రాత్రి డమ్ డమ్ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటించినప్పుడు కాశ్మీర్ పరిష్కారానికి పాకిస్తాన్ కొత్త సూచనలు అనేకం చేసిందని, ఇంకా కొన్ని కొత్త ఉద్దేశాలు కలిగివున్నదని చెప్పారు. భారత్ కూడా కొత్త సూచనలతో ముందుకు రాగలదని అశిస్తున్నామన్నారు.

మధ్యవర్తిత్వం

"మూడోమనిషి చర్చల్లోనికి వస్తేనే కాశ్మీర్ సమస్యను పరిష్కరించడమే పాకిస్తాన్ అభిమతం. అని విఫలమైతే మధ్యవర్తిత్వంవంటి (ప్రత్యామ్నాయ (ప్రతిపాదనలు వుండనే వున్నవి. వాటిపై మా దృక్పథంలో దాపరికమేమీ లేదు" అని శ్రీ భుట్టో అన్నారు.

చైనా-పాక్ విభేదాలు

చైనా-పాక్ సరిహద్దు ఒప్పందం నిబంధనలను వెల్లడిచెయ్యడానికి శ్రీ భుట్టో అంగీకరించలేదు. అయితే ఉభయదేశాలమధ్య స్వల్ప విభేదా లున్నవని, అవి పెకింగ్‌లో జరిగే సంప్రతింపులలో పరిష్కారంకాగలవని ఆశిస్తున్నామని పాక్ విదేశాంగమంత్రి తెలియజేశారు.

పాశ్చాత్యులపై విమర్శ

భారత్‌కు పాశ్చాత్యరాజ్యాలు సైనిక సహాయము చెయ్యడాన్ని శ్రీ భుట్టో ఖండించారు. ఈ సహాయం పెచ్చుపెరిగి పోతున్నందుకు కాశ్మీర్‌పై భారత్ – పాకిస్తాన్‌ల వివాదం ఎప్పటికలె విషమంగా వున్నప్పుడు సహాయం వృద్ధిచెయ్యడం పాకిస్తాన్‌ను కలచివేస్తున్నదని వాక్రుచ్చారు.

వ్యాపారము

ఋతువు కాని ఋతువులో యిచ్చే రిబేట్లకు 1963 ఫిబ్రవరి 28 వ తేదీ ఆఖరు గడువు దినము. కట్టు కడపటి గంట ఎరకు వేచి వుండవద్దు. తప్పక కొని సొమ్ము నిల్వ చేసికొనండి. "ఫారెస్ట్ హౌస్", మద్రాసు-1. ఫోన్ : 33514/32596.

ఋణము పొందండి

రు. 250నుండి10000 వరకు పెండ్లి,వ్యాపారం, ఇళ్లు, కారు, స్కూటర్ వగైరాలు కొనుటకు స్వంతపూచీపై సులభ నిలవాయిదాల్లో తేలికగా చెల్లించు షరతుపై పొందండి. (ప్రస్పెక్టస్ ఉచితము. నేడే ఇంగ్లీషు లేక హిందీలో (వాయండి. Kuber Finance (P) Ltd., (K-43) AMRITSAR-5.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టిట్ టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్స్ శాఖయందు రిజిస్టరైన కంట్రాక్టర్లవద్దనుండియు, మరియు వర్కుల నుండి ఈ క్రింద నుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. సం.	పనిపేరు	కంట్రాక్టు విధానము	కంట్రాక్టు మొత్తము	బయానా సొమ్ము మొత్తము	టెండరు పత్రము ఖరీదు	పనిపూర్తి చేయు నందిన కాలము
			రు.	రు.	రు.పై	
1.	యూసుఫ్ గూడలోని ప్రస్తుత గ్రౌండ్‌ఫ్లోర్ పైఫస్టుఫ్లోరు వేయుట సబ్ మేజరు/సుబేదారు క్వార్టర్స్ 6 నెంబరు మరియు జమేదారు క్వార్టర్స్ 16 నెంబరు	K2	2,56,500	6,420	16–32	6 నెలలు
2.	హెడ్ కాన్‌స్టబుల్స్ క్వార్టర్స్ 20 నెంబరు	K2	1,70,000	4,250	13–26	6 నెలలు
3.	హెడ్ కాన్‌స్టబుల్స్ క్వార్టర్స్ 20 నెంబరు	K2	1,70,000	4,250	13–26	6 నెలలు
4.	హెడ్ కాన్‌స్టబుల్స్ క్వార్టర్స్ 20 నెంబరు	K2	1,70,000	4,250	13–26	6 నెలలు
5.	పోలీసు కాన్‌స్టబుల్స్ క్వార్టర్స్ 48 నెంబరు	K2	2,01,500	5,040	14–28	6 నెలలు
6.	పోలీసు కాన్‌స్టబుల్స్ క్వార్టర్స్ 48 నెంబరు	K2	2,01,500	5,040	14–28	6 నెలలు
7.	పోలీసు కాన్‌స్టబుల్స్ క్వార్టర్స్ 46 నెంబరు	K2	1,93,000	4,830	14–28	6 నెలలు
8.	పోలీసు కాన్‌స్టబుల్స్ క్వార్టర్స్ 48 నెంబరు	K2	2,01,500	5,040	14–28	6 నెలలు
9.	పోలీసు కాన్‌స్టబుల్స్ క్వార్టర్స్ 40 నెంబరు	K2	1,68,000	4,200	13–28	6 నెలలు

1. తేదీ 15-3-1963 సా॥ 3-30 గంటలవరకు టెండరు ఫారములు తీసుకొనబడును. మరియు అదే దినము సా॥ 4 గంటలకు యీ క్రింది సంతకము చేసినవారిచే తెరువబడును. దరఖాస్తులు, టెండరు పత్రముల ఖరీదులో సహా 7-3-1963 తేదికి చేరవలెను. ఆతర్వాత చేరినవి సాధారణముగా చెల్లనేరవు.

2. తేదీ 8-3-1963 నుండి 14-3-1963 వరకు రెండు దినములు కలుపుకొని ఆఫీసు పనిచేయు సమయములందు టెండరు పత్రములు, షెడ్యూల్సు, స్పెసిఫికేషన్స్‌లో సహా పొందగలరు.

(యం. శేషుమాధవరావు)
సూపరింటెండింగ్ ఇంజనీయరు, పీ.డబ్ల్యు.డి.,
హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్ (ఆం.(ప.)

ఆ

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ ఫాల్గుణ శు॥ తదియ 1963సం॥ ఫిబ్రవరి 26 మంగళవారం మం॥ తదియ రా. 10 8; ఉత్తర సా. 4-43; వర్జ్యం రా. 3-30 ల 4-56 కు.

శు॥ చవితి ఫిబ్రవరి 27 బుధవారం బు॥ చవితి సా 7 0; రేపటి ప 2-17; వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథము కెల్లన్.
(మహాభారతము)

శ్రీశుభకృత్తు సం॥ ఫాల్గుణ శు॥ తదియ
మంగళవారం

చైనా-పాక్ ఒప్పందం

భారత అధిక్షేపణలను, బ్రిటన్ అమెరికాల హితబోధనలను తృణీకరించి, చైనాతో సరిహద్దు ఒప్పందంపై సంతకం పెట్టడానికి పాకిస్థాన్ విదేశాంగమంత్రి భుట్టో పెకింగ్ వెళ్లారు. చైనాతో చెలిమికి పాకిస్థాన్ ప్రదర్శిస్తున్న తాపత్రయమంతా ఒట్టి బెదరింపు అని అపోహపడినవారి కిది కనువిప్పు. భారత పాకిస్థాన్ సంబంధాలు బాగుపడవచ్చని ఆశలు పెంచుకున్నవారి కిది జ్ఞానోదయకారణం.

నిజానికి భారత దేశంతో స్నేహ సామరస్యాలు పెంచుకోవాలన్న ఆకాంక్ష పాకిస్థాన్ కున్నదీ లేదు. భారత్‌ను ఎలా దెబ్బతీయాలా అనే మొదటి నుంచీ ప్రయత్నం. ఇదివరలో పాశ్చాత్య రాజ్యాల నుండి అపారంగా ఆయుధ సహాయం పొందడంలోనూ, ఇప్పుడు చైనాతో నేస్తం కట్టడంలోనూ ఉద్దేశ్యమదే. దానికితోడు అనుకోకుండా భారత చైనాల మధ్య సరిహద్దు యుద్ధం ప్రజ్వలించడంతో ఈ అవకాశాన్ని ఎంత బాగా వినియోగించుకుని భారత్‌ను వంచాలనే ఎత్తు; భారత్‌కు పాశ్చాత్యులు ఆయుధ సహాయంపై గగ్గోలు పెట్టడం, ఇప్పుడు చైనాతో సరిహద్దు ఒప్పందం కుదుర్చుకోవలసిన ఎత్తులో భాగమే.

ఈ సరిహద్దు ఒప్పందం గురించి, ఒకటి రెండు సంవత్సరాలుగా పుకార్లు పుట్టించి ప్రచారం సాగిస్తూన్నా, భారత చైనాల సంఘర్షణ అనంతరం, దీనికి ఎక్కడలేని ప్రాధాన్యమివ్వడంలో పాకిస్థాన్ ఆలోచన భారత్ భయపడిలొంగినప్పుడు, కాశ్మీర్‌ను తనకు పూర్తిగా కట్టబెట్టుతుందని, అంగీకే, బ్రిటన్ అమెరికాల ప్రోద్బలంతో, కాశ్మీర్‌పై చర్చలకు అంగీకరించినా, రావల్పిండి సమావేశం సమయంలో, చైనాతో సరిహద్దు ఒప్పందాన్ని సూత్రప్రాయంగా అంగీకరించినట్లు ప్రకటించింది. భారత ప్రతినిధివర్గం, దానికంత విలువ ఇచ్చి పాటించకపోవడం వల్ల, పాకిస్థాన్ ఇప్పటికీ సద్బుద్ధితో మెలగవచ్చని ఆశతో ఉండటంవల్ల, రావల్పిండిచర్చలు భగ్నంకాకుండా నిలిచాయి. ఢిల్లీకి రాచిచర్చలవల్ల, పెకింగ్‌కు పాక్ విదేశాంగమంత్రి ప్రయాణోద్దేశ్యం వల్ల, పాకిస్థాన్ సవ్యంగా ప్రవర్తించడంకన్నా, అని ఋజువైపోయింది కనుక భారత దేశం ఎంత శాయశక్తులా ప్రయత్నించి నప్పటికీ, మార్చి 12 నుంచీ కలకత్తాలో ప్రారంభమయ్యే కాశ్మీర్ చర్చలు ఫలించడం అనుమానమే. ఆ సంగతి పాక్ మంత్రులు ఇదివరకే బయటపెట్టారు. ఇప్పుడు భుట్టో కూడా 'కలకత్తాచర్చలే ఆఖరివి' ఇక జరిగే వీలులేదని పెకింగ్ వెళుతూ నిష్కర్షగా చెప్పారు. వీటన్నింటినిబట్టి, కాశ్మీర్ యాసత్తు తమ అధీనంలోకి రానిదే చర్చలవల్ల ప్రయోజనం లేదని, చర్చలకు ఒప్పుకోవడం జరిగినా వాటిని భగ్నంచేసి తప్పు భారత్‌పై నెట్టాలని పాకిస్థాన్ తలంపు అని స్పష్టమవుతోంది. ఇటువంటి తలంపు లేకపోతే, సామరస్యాన్నే ఆకాంక్షిస్తున్నట్లయితే, కాశ్మీర్ సమస్యపై సంప్రదింపులకు దిగి, న్యాయతః హక్కు లేకపోయినప్పటికీ, రాజకీయ పరిష్కారమన్న పేరుతో భారత దేశం, పాక్ దురాక్రమణక్రింద ఉన్న కాశ్మీర్ భూభాగాన్ని శాశ్వతంగా భుక్తంచేసుకోనివ్వడానికి ఒప్పుకున్నప్పుడు ఏదో విధంగా ఒప్పందం కుదుర్చుకోవలసి ఉండాల్సింది. కరాచీ చర్చలలో కాశ్మీర్ సమస్యా పరిష్కార ప్రతిపాదన లంటూ జమ్మూలో రెండు జిల్లాలు మినహా, తతిమ్మావంతా తమకు చెందాలని పట్టుబట్టడంలో పాకిస్థాన్ ఉద్దేశ్యం బట్టబయలైంది. చర్చలద్వారాగాని, మధ్యవర్తిత్వం ద్వారాగాని, ఈ దుర్గుద్దేశ్యాన్ని నెరవేర్చుకోవలగడం దుస్సాధమని పాకిస్థాన్‌కు తెలుసు అందుకే చైనాతో తనకు సరిహద్దంటూ లేకపోయినా, ఆక్రమిత కాశ్మీర్‌ను అడ్డం పెట్టుకుని చైనా పంచన చేరుతోంది 3 వేల చదరపు మైళ్ళ కాశ్మీర్ భూభాగాన్ని చైనాకు కట్టబెట్టడానికి కూడా సిద్ధపడింది. ఈ ఒప్పందంవల్ల పాకిస్థాన్ సాధించగలిగేదేమీ తెలియదుగాని, చైనాతో చేరడం ధృతరాష్ట్రుని కౌగిలిలో చిక్కుకోవడమేనని ఉత్తరోత్తరా తప్పకుండా తెలిసి వస్తుంది. పాకిస్థాన్‌ను, భారత్‌ను చీలదీసి, రెండింటినీ విడివిడిగా దెబ్బతీసి, మొత్తం ఉపఖండాన్ని పాదాక్రాంతం చేసుకోవాలన్న చైనా కమ్యూనిస్టుల పన్నాగం పాకిస్థాన్ అర్థంచేసుకోలేకపోవడం దురదృష్టం.

కృష్ణన్‌కు ఛాంపియన్‌షిప్

జాతీయ టెన్నిస్ పోటీల ఫలితాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: నేడిక్కడ బాలయోగి, ఉత్తరభారత లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ ఫైనల్సులో శ్రీ ఆర్. కృష్ణన్ శ్రీ జె. ముఖర్జీని 6-4, 6-0, 6-2 గేముల లో ఓడించివేశారు.

డబుల్స్‌పోటీ చికిటియూలాన అసంపూర్ణముగా నిలిచిపోయింది. రామనాథన్ కృష్ణన్, నరేందర్‌మూర్‌లు ముఖర్జీలాల్‌లు పాల్గొన్న ఈ మ్యాచి 7-5, 6-4, 5-7, 6-8, 3-4 గేముల స్కోరులో వుండగా ఆటను నిలిపివేసి ఉభయపక్షాలు ఛాంపియన్‌షిప్‌నకు కోవాలని నిర్ణయించారు.

సింగిల్స్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న కుమారి ఆర్. ఘడనీ నేడు రన పార్టనర్‌తో కలసి సింగిల్స్ డబుల్స్ ఛాంపియన్‌షిప్‌నకు, జంటలపోటీ ఫైనల్సును గెలుచుకొన్నారు.

140 నిమిషాలపాటు పురుషుల డబుల్స్ పోటీ సాగింది. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఒక గంటసేపు తిలకించారు.

వరంగల్లులో వివేకానందరోడ్డు

వరంగల్లు, ఫిబ్రవరి 15: వివేకానందస్వామి శతవార్షిక జయంత్యుత్సవాల సందర్భాన వరంగల్ పాత బస్టాండు బజారులోని రైలు రోడ్డు లెవల్ క్రాసింగునుండి మొదలుకొని మహాత్మాగాంధీ స్మారక అనువత్తి వరకుగల దాదాపు మైలుకుపైగా పొడవున్న రోడ్డుకు "స్వామి వివేకానంద రోడ్డు" అని పురపాలక సంఘంవారు నామకరణం చేశారు. నిర్ణయం జరిగిన పురపాలక సర్వసాధారణ సమావేశానికి పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ పి. ఉమారెడ్డిగారు అధ్యక్షత వహిస్తూ వివేకానందుని ప్రస్తుతించారు. (వ. వి)

దక్షిణాదిన 4 ఫండ్‌షిప్ విమానాల సర్వీసు

ఈ 26 నుండి ప్రారంభం: 'ఫోకర్'ల ప్రయోజనాలు: శ్రీ సతీష్‌చంద్ర వివరణ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) మద్రాసు, ఫిబ్రవరి 25:

దక్షిణాదిన ప్రయాణికుల ఉపయోగార్థం 4 ఫోకర్ ఫ్రండ్‌షిప్ విమానాలను నడపదలచాము. 3 కారవెల్ జెట్ విమానాలను ఖరీదుచేసే ప్రతిపాదనకు ప్రభుత్వం మంజూరుకై వేచి వున్నాము. అని భారత విమాన సంస్థ అధ్యక్షుడు శ్రీ సతీష్‌చంద్ర నిన్న యిక్కడ చెప్పారు.

మద్రాసు-తిరుచి-మధుర త్రివేండ్రం రూట్‌లో రేపటినుండి ఫోకర్, 'ఫ్రండ్‌షిప్' విమానాలు నడుపబడుతవి. ఈ విమాన సర్వీసు ప్రారంభోత్సవ సందర్భంగా నిన్న సాయంత్రం మీనంబాక్కమ్ విమానాశ్రయంలో జరిగిన సభలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్‌మాట్లాడుతూ ఫోకర్ ఫ్రండ్‌షిప్ విమానము డకోటాకంటే వేగంగాను సాఫీగాను పోతుందిగనుక దక్షిణాది ప్రజలు యీ ఫ్రండ్‌షిప్ విమానంలో ప్రయాణం చేస్తారని ఆశిస్తాను అన్నారు.

ఈసభను భారత విమాన సంస్థ అధికారులు ఏర్పాటు చేశారు. భారత విమాన సంస్థ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. మల్లిక్ ముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతం చెప్పారు.

శ్రీ సతీష్ చంద్ర యిలా చెప్పారు. ఫ్రండ్‌షిప్ విమాన సర్వీసు కొచ్చిన్‌కు మూడు వారాలలో నిస్తరించబడుతుంది. కొచ్చిన్ విమానాశ్రయంలో మరమ్మతులు పూర్తి అయ్యేవరకు, ఫ్రండ్‌షిప్ విమానం భారమైనదిగనుక కొచ్చిన్ నుండి కోయంబత్తూర్, తిరువేండ్రం రూటులో డకోటా విమానాలు నడుపబడుతవి. దక్షిణాదిన చాలా పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నందున ముమ్మరంగా ప్రయాణికుల రాకపోకలు పెరుగుతుంది. దక్షిణాదిన గత ఏడాది 50 వేల కంటే ఎక్కువమంది డకోటా విమానాలలో ప్రయాణం చేశారు. ఈ ఏడాది దక్షిణాదిన పెద్ద పట్టణాలకు ఫ్రండ్‌షిప్ విమాన సర్వీసును విస్తరించవలసిన విమాన ప్రయాణీకుల సంఖ్య 60 వేల వరకు పెరగవచ్చునని భావించాము. భారత విమానసంస్థ పెద్ద ఎత్తున విస్తరణ కార్యక్రమం అమలుజరుపదలచింది. 3 కారవెల్ జెట్ విమానాలు కొనాలన్న ప్రతిపాదన నెరవేరితే ట్రంక్ రూట్లలో కారవెల్ విమానాలు నడుపబడుతాయి. ఈ కారవెల్ విమానంలో 85-90 మంది కూర్చోవచ్చు. గంటకు 500 మైళ్ల వేగంతో ఈ విమానము పోతుంది. మద్రాసునుండి ఢిల్లీకి 2½ గంటల్లో పోవచ్చు. ఈ విమానాల కొనుగోలు ప్రతిపాదన ఫలిస్తే, వైకౌంట్ విమానాలు ఆయా ప్రాంతాలలోని ముఖ్యమైన రూట్స్‌లో నడుపబడుతవి. చిన్నచిన్న పట్టణాలలోకూడ వైకౌంట్స్ దిగుతవి. డకోటా విమానాలు కొద్దిదూరంగల రూట్లలో నడుపబడుతవి."

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ మాట్లాడుతూ, దక్షిణాది ప్రజలు విమాన ప్రయాణానికి అలవాటుపడుతున్నారన్నారు. ఏండ్ల క్రితం మద్రాసు-ఢిల్లీ మార్గంలో డకోటా విమాన సర్వీసు ప్రవేశపెట్టినప్పుడు మద్రాసునుండి ఢిల్లీకి పోవడానికి 8 గంటలకాలం పట్టేదని, వైకౌంట్లను ప్రవేశపెట్టిన తరువాత యీ ప్రయాణకాలం 5 గంటలకు తగ్గిందని, ప్రజలు యింకా శీఘ్రంగా ప్రయాణం చెయ్యగోరుతున్నారని అన్నారు. వ్యాపారస్థులు అధికార్లు, యాత్రికులు ఫోకర్ ఫ్రండ్‌షిప్ విమాన సర్వీసునుకు హర్షిస్తారని అన్నారు.

ఫ్రండ్‌షిప్ విమానసర్వీసు ప్రారంభోత్సవ సందర్భంగా, పత్రికా విలేకరులతో సహా 140 మంది ఆహూతులను 30 నిముషాల చొప్పున ఫోకర్ ఫ్రండ్‌షిప్ విమానంలో మద్రాసు హార్బర్, మహాబలిపురం వరకు తీసుకువెళ్లి వచ్చారు. మొదటి ట్రిప్‌లో ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నుడ్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, శ్రీ సతీష్‌చంద్ర వెళ్లివచ్చారు. విమానం నుండి దిగిరాగానే శ్రీ కామరాజ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఫ్రండ్‌షిప్ విమాన ప్రయాణము ఆహ్లాదకరంగా వున్నదన్నారు. ప్రయాణము ఏలాంటి కుదుపులేకుండా సాఫీగా వున్నదన్నారు వెంకట్రామన్ అన్నారు.

విమానము 1500 అడుగుల ఎత్తున ప్రయాణంచేసింది. లేచేటప్పుడు గాని, దిగేటప్పుడు గాని ఎలాంటి కుదుపులులేవు. ఏర్ కండిషన్ ఏర్పాటుతో 36 సీట్లు వున్నవి ఫ్రండ్‌షిప్ విమానం వేగం గంటకు 250 మైళ్లు. ప్రయాణీకులు సిగరెట్లు వగైరా త్రాగవచ్చు. సీట్లు కావలసిన వెనక్కు వంచేందుకు ఏర్పాటున్నాయి. కొత్త కార్యక్రమం ప్రకారం బెంగుళూరు-మద్రాసు మధ్య ప్రతిరోజూ రెండు ఫ్రండ్‌షిప్ విమానాలు తిరుగుతవి.

ఫోకర్ ఫ్రెండ్‌షిప్ ప్రయోజనాలు

పత్రికా విలేకరుల సమావేశంలో ఇ. ఎ. సి. అధ్యక్షుడు శ్రీ సతీష్ చంద్ర ఫోకర్ ఫ్రెండ్‌షిప్ విమానం ప్రయోజనాలను యిలా తెల్పారు: ఈ విమానాలకు వైకౌంట్లకు అమర్చినలాంటి రాల్స్ రాయిస్ టర్బో-ప్రాప్‌లెన్డర్ ఇంజిన్లు అమర్చబడినందున వీటి నిర్వహణ సులువు. తుప్పు సూచనలుచేసి, హెచ్చరికచేసే రాడార్ అమర్చబడినది. ఈ విమానాల ఉపయోగించడంవల్ల ప్రయాణ కాలము సగంతగ్గుతుంది. ప్రయాణీకులు కేబిన్ కిటికీలకు ఎత్తున 'అద్దాలు' వున్నందున ప్రయాణికులు క్రింది ప్రదేశాలను కిటికీలగుండా స్పష్టంగా చూడవచ్చు.

మరొక వైకౌంటును అద్దెకు తీసుకునేందుకై 'బర్మా ఏర్‌వేస్' వారితో భారత విమానసంస్థ సంప్రతింపులు జరుపుతున్నది ఈ సంప్రతింపులు ఫలిస్తే, మద్రాస్‌నుండి ఢిల్లీకి పగటిపూట అదనంగా మరో వైకౌంట్ సర్వీసు పెట్టదలచాము.

వైకౌంట్ విమానాల విడిభాగాలు సంపాదించటం కష్టము గనుక వైకౌంట్ విమానాలను భారత విమానసంస్థ కొనదలచలేదు అని జనరల్ మేనేజరు శ్రీ ఎస్. మల్లిక్ చెప్పారు.

విమాన ఛార్జీలేమైనా పెంచే ప్రతిపాదన వున్నదా అని అడుగగా శ్రీ సతీష్‌చంద్ర అలాంటి ప్రతిపాదనేమీ లేదన్నారు. భారత విమానసంస్థకు ప్రస్తుతము 46 డకోటా విమానాలు, 13 వైకౌంట్లు, 3 స్కైమాస్టర్ విమానాలు, 7 ఫ్రండ్‌షిప్ విమానాలు ఉన్నవని, మరొక ఫ్రండ్‌షిప్ విమానము ఒకటి రెండు రోజుల్లోను, మరొకటి మార్చి 10 లేదిన భారత విమానసంస్థకు అందజేయబడుతవని అన్నారు. భారత విమానదళానికి 3 డకోటా విమానాలు యివ్వబడినవని, మరో 3 డకోటాలు బాడుగకు ఇవ్వబడుతున్నవని, జెట్ విమానము అందితే, యివ్వడమన్న వాటిలో నగం డకోటా విమానాలను విమానదళానికి అప్పగించ దలచామని, తక్కినవాటిని బాడుగకు నడుపదలచామని శ్రీ సతీష్‌చంద్ర చెప్పారు.

ఏర్‌మెల్‌లోడ్ ఎక్కువయితే నాగపూర్‌కు రాత్రి వైకౌంట్ సర్వీసుకు తోడుగా మరొక డకోటా నడుపబడుతుందని శ్రీ మల్లిక్ ఒక పత్రికకు సమాధానం చెప్పారు. దేశంలో సరిగా 20 శాతం విమాన ప్రయాణికులసంఖ్య పెరుగుతున్నదని. 4 ఏండలో విమాన సర్వీసులను రెట్టింపుచేయవలసివున్నదనీ; వైకౌంట్ విమానము సంవత్సరానికి 3000 గంటలకాలం పగురుతుందనీ, గతఏడాదిభారత విమానసంస్థకు రు 7.88 లక్షలు లాభమురాగా; 1961-63 సంవత్సరానికి రు 50-60 లక్షలు లాభము వస్తుందని భావిస్తున్నామని శ్రీ సతీష్‌చంద్ర చెప్పారు.

ఇప్పటివరకు మద్రాసు - బెంగుళూరు - కోయంబత్తూరు మార్గంలో ఫ్రండ్‌షిప్ విమానము నడుస్తున్నది. ఫ్రండ్‌షిప్ విమానాల ప్రవేశంతో, వాటివేగాన్నిబట్టి, దక్షిణాది విమానాల రాకపోకల వేళలు మార్చబడినవి మరో ఫ్రండ్‌షిప్ విమానమువచ్చాక కొచ్చిన్ మీదుగాన రీసను ప్రారంభమయ్యాక విమానాల రాకపోకల వేళలు తిరిగి మార్చబడుతవి.

ఆరోగ్యం వైద్యశాఖల విలీనం

పరిషత్, శాసనసభ్యుల వ్యతిరేకత

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ప్రజారోగ్య, వైద్యశాఖల విలీనము హేతువిరుద్ధమే గాక, అశాస్త్రీయం అని శ్రీ పి. వి. కృష్ణారెడ్డి, పరిషత్ సభ్యుడు శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి, శాసనసభ్యులు శ్రీ టి. కె. ఆర్. శర్మ నిన్న అన్నారు.

ఆరోగ్య, వైద్యశాఖలమంత్రి శ్రీ శివరామప్రసాద్‌కు ఒక విజ్ఞప్తిని సమర్పిస్తూ ఈ విలీనంవలన వ్యాధి నిరోధకుకన్న వైద్యములకు ప్రాధాన్యము ఎక్కువ అవుతుందనీ ఇన్పార్టుమెంటు పెద్దదై నిర్వహణ కష్టమవుతుందనీ కూడా తెలియజేశారు.

శ్రీ కాశేశ్వరరావు స్మారకదినం

హైదరాబాద్, ఫిబ్రవరి 25: 'కాశేశ్వరరావు స్మారకసంఘం' యాజమాన్యమున 27వ తేది సా. 5-30 లకు హిమయత్‌నగర్ ఉర్దూ హాల్లో స్వర్గీయ అయ్యదేవర కాశేశ్వరరావు సంస్మరణ జరుగుతుంది. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి; రంగారెడ్డి. ధర్మాదాయాలమంత్రిణి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మిమంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్. శ్రీ మునీర్‌జమాల్ ఉపన్యసిస్తారు.

మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టరు సస్పెంషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 23: అవినీతి నిరోధక వ్యవస్థ సూచనపై మోటారు వెహికిల్సు ఇన్‌స్పెక్టరు శ్రీ యస్. అంజయ్యను సస్పెండ్‌లో వుంచారు. వారానాన్ని మూడుకుండా ఖాళీ చేయకుండా ఈ ఉద్యోగి ఒక బాక్సీకి 'అర్జీ తాపత్రము' ఇచ్చినట్లు తెలుస్తున్నది.

సింహావలోకనం

కొత్త పన్నుల భారం

* శ్రీ కృష్ణ భాటియా *

పెద్దపెట్టున పన్నులభారం మోసేందుకు ప్రజలు సంసిద్ధం కావాలంటూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఈ వారంలో చేసిన సూచన సూటిగానేఉన్నా, అనవసరమేమో అనిపిస్తుంది. చైనీయుల ప్రవరున ఇంత సందేహోస్పదంగా లేకపోయినప్పటికీ, కొత్త పన్నులు భారంగా ఉండవని అనుకున్నవారు ఎవరూ లేరనే చెప్పవచ్చు.

శ్రీ మొరార్జీదేశాయ్‌లో ఇతర లోపాలు ఎవి ఉన్నా, ఆర్థికమంత్రిగా తమ విధులను నిర్వహించటంలో ఎలాంటి అరమరికలు పెట్టుకోరు. రెండు సంవత్సరాలక్రితం రు. 61 కోట్లు సమకూరగల కొత్త పన్నులు విధించాలనుకున్నప్పుడు, పార్వతిక ఎన్నికలకుందు కలిగే రాజకీయ అవసరాలను సైతం లెక్కచెయ్యలేదు. ఈ ఏడు అలాంటి ప్రతిబంధకాలు ఏవీ లేవు. పైపెచ్చు కొత్త పన్నులు విధించడానికి ప్రస్తుత అసాధారణ పరిస్థితి తోడ్పడుతుంది.

మొత్తంమీద అట్టే గొడవ పెట్టకుండానే ప్రజలు ఈ భారాన్ని మోయవచ్చు. అయితే ప్రభుత్వంతో నిరంతరం వివాదానికిదిగే శ్రీ సి. రాజగోపాలాచారి, ఇలాంటివారే మరికొందరు మాత్రం ప్రతిఘటించే అవకాశం లేకపోలేదు.

చైనీయులవల్ల కలుగనున్న ప్రమాదం మీదట ప్రజలు ఆకళించు కున్నారు. దానిని ఎదుర్కోవాలన్న కృతనిశ్చయం కూడా విస్తృతంగా కనిపిస్తూనే ఉన్నది. అయితే ఈ ఉత్సాహం ఇలాగే ఉంటుందనీ, దీనిని నిలుపుచేసే ప్రయత్నం అనవసరమనీ శ్రీ నెహ్రూ శ్రీ మొరార్జీ, తదితర అగ్ర నాయకులు అనుకుంటే, వారు తమ బాధ్యతను విస్మరించినవారే అవుతారు.

ప్రజల త్యాగ నిరతి మూడు మాసాలకితం కనిపించినట్లుగా ఇప్పుడు కనిపించటంలేదు. సరిహద్దులలో పోరాటం ఆగిపోవటంఇందుకు కొంత కారణమేఅయినా,నాయకులు ఆదర్శప్రాయంగా వ్యవహరించకపోవటం కూడా ఈ పరిస్థితికి కారణమైంది. ప్రస్తుత అసాధారణ పరిస్థితిలో పొదుపు అవసరం ఎంతగాఉన్నా, ఉన్నతాధికారుల ఆడంబరాలపై దాని ప్రభావం ఏమీ లేకుండా ఉండటం చూచి ప్రజలకు చిరాకు కలుగుతోంది.

పలువురు కేంద్ర మంత్రులు, తమకు ఉచితంగా లభిస్తున్న విద్యుచ్ఛక్తి, మంచినీటి సదుపాయాలకు ఎట్టి పరిమితి ఉండరాదంటూ, వాడిస్తున్న తరుణంలోనే విద్యుత్ వాడకాన్ని తగ్గించవలసిందిగా ప్రజలకు నచ్చచెప్పమని నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ కేంద్ర పౌర మండలిని కోరటం సాహసం కాక, మరేమిటి?

దుబారా విషయంలో వ్యవసాయ శాఖ కూడా ఇలాంటి విజ్ఞప్తే చేసింది. అయినా అధికారులు గత కొన్ని మాసాలుగా ఏర్పాటు చేస్తున్న విందులలో పొదుపు ఏమీ కనిపించటంలేదు. కాకపోతే ఆ "విందులను" ఇప్పుడు "భోజనాలు" అని అంటున్నారు.

అసాధారణ పరిస్థితి నెలకొనివున్నకాలంలో ప్రభుత్వ భవనాలను పునరుద్ధరించే కార్యక్రమాన్ని నిల్చి వేస్తున్నట్లు కేంద్ర గృహనిర్మాణశాఖ కొన్ని వారాలక్రితం ఆర్భాటంగా ప్రకటించింది. కాని, మంత్రుల భవనాలకు ఈ నిర్ణయం వర్తించదని స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నది. కొందరు మంత్రుల భవనాలకు పెద్ద పెట్టున మరమ్మతులు జరుగుతూనే ఉన్నాయి.

అర్థం పర్థంలేని ప్రారంభోత్సవాలను అడ్డు చేస్తుకొనుటం అవసరమని ఎవరికీ తోచలేదు. మంత్రుల పర్యటనలకు, అధికారుల పర్యటనలకు ఎక్కడా అంతు అగుపించటం లేదు.

త్యాగాలు చెయ్యవలసిందని ప్రజలను కోరినప్పుడు, కనీసం తత్తుల్యమైన త్యాగ నిరతి ఉన్నతాధికారులలో కూడా కనిపించాలి.

* * *

డా. రామ్ మనోహర్ లోహియా ఇంగ్లీషు భాషమీద సాగిస్తున్న యుద్ధాన్నిచూచి, వణికిపోతున్న వారెవరైనా బ్రిటన్, అమెరికాలలో ఉన్నట్లయితే, ఇటీవల ఆయన చేసిన ప్రకటన వారికి కొంత స్థిమితం కలిగించి ఉండవచ్చు." దానిని (ఇంగ్లీషు భాషను) బ్రిటన్ నుంచిగాని, అమెరికానుంచిగాని బహిష్కరించాలని మేము కోరటంలేదే.....అంటూ ఆయన ఒక వ్యాసంలో వ్రాశారు.

విదేశీయుల భవనాలపట్ల డా. లోహియా ఇంతటి సహనం ప్రదర్శిస్తున్నారంటే తమ ఉద్యమాన్ని భారత దేశానికే పరిమితం చేసుకుంటున్నారని స్పష్టం అవుతూనేఉంది. కాని మొన్న నీమధ్య పార్లమెంటులో తమ అనుయాయులు జరిపిన ప్రదర్శనలవంటి వాటితోనే ఇంగ్లీషు భాషను బహిష్కరించవచ్చునని ఆయన అనుకుంటే, పొరపడుతున్నారనే చెప్పవలసి ఉంటుంది.

పార్లమెంటులోని సోషలిస్టు సభ్యులు రాష్ట్రపతియందు చూపిన అమర్యాద, హిందీ భాషా వ్యాప్తికి సుముఖంగా ఉన్నవారికి కూడా వెగటు కలిగించింది. అలాంటప్పుడు హిందీ మాతృభాషకాని ప్రాంతాలవారికి సహజంగానే ఆగ్రహం కలిగిఉండాలి.

అధికార భాషా సమస్యపై సోషలిస్టు నాయకులు అవివేకంగా ప్రవర్తించినమాట నిజమే అయినా, ప్రభుత్వం చూపుతున్న అనిశ్చిత వైఖరి కూడ సమర్థనీయంకాదు. 1965 తరువాత ఇంగ్లీషు భాషకు సహస్థాయి కల్పిస్తామని ప్రధానమంత్రి ఖచ్చితంగా ప్రకటించినప్పటికీ, ఆ వాగ్దానాన్ని అమలు చెయ్యటంలో ప్రభుత్వం తటపటాయించటంవల్లనే దేశంలో ఎడతెగకుండా వాద ప్రతివాదాలు చెలరేగుతున్నాయి.

ఇంగ్లీషు భవిష్యత్తు విషయమై 1959 లో ప్రధాన మంత్రి చేసిన వాగ్దానం చట్టం రూపంలో ఇంకా అమలులోకి రాలేదు. కొన్ని నెల్ల తరువాత ఇటువంటి సమస్య ఉండదనీ, అందువల్ల ఆదరా బాదరాగా కాకుండా, లోతుగా ఆలోచించి చెయ్యటం అవసరమనీ, ఇందుకు ఒక సాకు చెబుతున్నారు. ఈ ఆలస్యానికి అసలు కారణం అందరికీ తెలిసినదే. అది కీ. శే. పండిత పంత్ ఇంగ్లీషు భాషను నిరవధికంగా అధికార భాషగా కొనసాగించడానికి మనస్ఫూర్తిగా ఒప్పుకొనక పోవటమే.

ఇంగ్లీషు భాష విషయమై వాయుకులలో ఇంకా రాగల ద్వేషాలు పోలేదు. దేశీయాంగ శాఖలోమాత్రం ఈ బిల్లుకు కొంత ప్రాముఖ్యం లభించింది. అయినా ఈ పార్లమెంటు కార్యక్రమంలో అప్రధానమైన అనేక బిల్లులు చేర్చినప్పటికీ, దీనికి స్థానం లేకుండా పోయింది. దీన్ని తరువాత ఎప్పుడో ప్రతిపాదిస్తున్నామనేవాదం నమ్మకంకుదిరేట్లుగాలేదు. ఇంగ్లీషు భాష సమస్యపై ప్రభుత్వ అనిశ్చయత్వాన్ని కప్పిపుచ్చేదిగా ఉంది.

* * *

గగన రక్షక కవచం విషయమై గురువారం నాడు పార్లమెంటులో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో చేసిన ప్రకటన చూచినట్లయితే, చైనా దాడినుండి భారత దేశాన్ని రక్షించుకొనడానికి చాలా ఆచరణయోగ్యమైన విధానాన్నిఅవలంబిస్తున్నట్లు స్పష్టమైంది. అయితే ఈ సమస్యపై స్వదేశంలో స్పర్థ ప్రేరితమైన రాజకీయ ప్రయోజనాన్ని ఆశించేవారు చాలామంది ఉన్నందున వివాదం ఇంతటితో సద్దు మణగదు.

గగన రక్షక కవచం సమస్యపై చెలరేగుతున్న వివాదం నిరుడు సోవియట్ మిగ్ విమానాల విషయంపై వచ్చిన వివాదం ధోరణిలోనే ఉంది. మిగ్ విమానాలు బొంబాయి చేరగానే ఆ వివాదం అంతరించింది. అల్లాగే గగన రక్షా కవచంపై ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని, దాని ప్రకటించిన వెంటనే సద్దుమణుగుతుంది. ఇప్పుడు అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలనుంచి వచ్చిన వైమానిక ప్రతినిధులు కేవలం విమానాల్లా కవచాన్ని గురించే పరిశీలించటంలేదు. చైనా విమాన దాడుల ప్రమాదాన్ని ఎదుర్కోగల శక్తి సమకూరేటట్లు చెయ్యవలసిందిగా భారత ప్రభుత్వం వచ్చిన అభ్యర్థన ప్రత్యేకంగాకాక, అన్నిదిశలా ఆలోచిస్తున్నారు. కనుక భారత దేశానికి పొంతంగా శత్రు దాడులను తిప్పికొట్టే యుద్ధ విమాన బలాన్ని ఏర్పాటు చెయ్యటం గురించిన్నీ, ఏదైనా అవాంతరం ముంచుకునివస్తే ఇతర దేశాలనుండి విమాన బలాన్ని ఎరువుగా తెచ్చుకోగల అవకాశాన్ని గురించీ ఈ నివేదికలో వివరిస్తారు. సాధారణంగా ఈ రకమైన విమాన బలాన్ని ఏర్పాటు చేసుకోవాలంటే, ఆ ఖర్చు భరించలేనంత విపరీతంగా ఉంటుంది. కాబట్టి (సుమారు రు. 500 కోట్లు అవుతుందని అంచనా. అది సాధ్యమైన పనికాదు. ఆ సంగతి ఎప్పుడో ఆలోచించి చెయ్యటం అవసరమనీ, ఇందుకు తేలిపోయింది. కాబట్టి భారత ప్రభుత్వం పాశ్చాత్య మిత్ర రాజ్యాలలో జరుపబోయే చర్చలు గగన రక్షక కవచానికి సంబంధించే కాని, మరేమీకాదు.

పాశ్చాత్య విమాన బలాలను మనకు అండగా తెచ్చుకొనటం తుని పని అంటూ కొద్ది రోజులుగా దేశంలో ప్రతికూల అందోళన బయలు దేరింది. ఈ ఆందోళన లేవదీసినవారు ఎక్కువగా కమ్యూనిస్టులే అయినా కాంగ్రెసువారు కూడా లేకపోలేదు. ఈ కాంగ్రెసువారు వెంకటి రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్‌కు సన్నిహితులు. రక్షణ శాఖలో కూడా కొందరు, మన అధీనంలో ఉండని పరాయి విమాన బలంపై ఆధారపడటం మంచిదికాదేమో నన్నట్లు శంకలు వెలిబుచ్చారు. ఈ ఏర్పాటుకు అంగీకరిస్తే పైనిన్న స్వాధీనాన్ని అమెరికాకు దత్తం చేసినట్లే అవుతుందని విమర్శకుల భయం. వైమానిక నిపుణులు తమ నివేదికను సమర్పించిన తరువాతగాని, ఇలాంటి అనుమానాలు ఎంతవర

కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి తొలగింపు

శ్రీ భార్గవ నివేదికలో సిఫార్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24: కృష్ణా జిల్లా కాంగ్రెసుసంఘం సక్రమముగా పని చేయుటకు తొలగింపబడిన కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణారావుయను కార్యదర్శి పదవినుండి చేసిన కాంగ్రెసువారి కూడా తొలగించవలసిందిగా ఈ జిల్లా కాంగ్రెసు ఏర్పాటు ఇటీవల సిఫారసు చేసింది. ఆయన బారిన కాంగ్రెసు ప్రతిష్ఠ ప్రమాదపడినదని ఆరోపించి ఆయనను తొలగించవలసిందిగా కోరుతున్నది.

త్వరలో కాంగ్రెసులకు ఎన్నికలు జరుగనున్నందున ప్రస్తుతపు జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులను ఇరువురిని తప్పించి, కార్యదర్శి పదవినుండి తొలగించి, కొత్తవారిని నియమించటానికిగాను కొన్నాళ్లక్రితం కార్యకర్తలను నిలదీసి అడిగిన మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విన్నపాలు పరిగణనలోకి తీసుకొని కార్యదర్శిని తొలగించవలసిందిగా ఈ జిల్లా కాంగ్రెసువారి కూడా తొలగించవలసిందిగా ఈ జిల్లా కాంగ్రెసు ఏర్పాటు ఇటీవల సిఫారసు చేసింది. ఆయన బారిన కాంగ్రెసు ప్రతిష్ఠ ప్రమాదపడినదని ఆరోపించి ఆయనను

బోనస్‌కోసం ఆల్విన్ ఫ్యాక్టరీ కార్మికుల నిరాహారదీక్ష!

మార్చి 4నుంచి ప్రారంభం: మొహ్యుద్దీన్ ప్రకటన: ఐ.ఎన్.టి.యు.సి.పై ఆరోపణలు

హైదరాబాదు, ఫిబ్రవరి 24: క్రిందటిసంవత్సరం తాలూకు బోనస్‌క్రింద నాల్గు నెలల జీతాన్ని రాబట్టడానికి ఆల్విన్ మెటల్ ఫ్యాక్టరీ కార్మికులు మార్చి నాల్గు నుంచి నిరాహారదీక్ష పూనుతారని వారి తరఫున శాసన పరిషత్తులో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూం మొహ్యుద్దీన్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ హెచ్చరించారు.

ఈ వ్యవహారాన్ని మధ్యవర్తిత్వానికిగాని, పరిష్కారత్వానికిగాని, పంపిస్తామంటే అందుకు తాము సిద్ధమేనని గూడా ఆయన నిశదం చేశారు.

ఆల్విన్ కర్మాగారం కార్మికుల తగాదా విషయం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ మొహ్యుద్దీన్ ఇంకా అన్నారు:

"కర్మాగారం యజమానులు 3 నెలబోనస్ ఇస్తామంటున్నారు. వారు అట్లా చేస్తే, అందుకు ఆమోదించి, మిగతా ఒకనెలబోనస్‌కోసము కార్మికులు పోరాటం సాగిస్తారు."

ఆల్విన్ కర్మాగారంలో భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ "తాలూకువారు" ఫిబ్రవరి 14 నుంచి సాగిస్తున్న అల్లరిని గురించి విచారణ జరిపించాలని శ్రీ మొహ్యుద్దీన్, శ్రీ సత్యనారాయణరెడ్డి కోరారు. శ్రీ రెడ్డి ఆల్విన్ కార్మికుల సంఘం కార్యదర్శి.

ఈ కర్మాగారంలో శాంతి భద్రతలను రక్షించేందుకు రాష్ట్రప్రభుత్వం తగు చర్యలు వెంటనే అవలంబించాలని, అక్కడ అల్లరి చేస్తున్న వారిని అరికట్టాలనిగూడా వీరు కోరారు.

ఫిబ్రవరి 14 నుంచి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తాలూకువారు కార్మికులచేత 3 నెలల బోనస్‌ను ఒప్పంద చేయడానికి అల్లరి ప్రారంభించారని, కొంతమంది రౌడీలు కార్మికులపై చేయిగూడా చేసుకున్నారని, ఈ అల్లరి చర్యలకు బాధ్యులయినవారు 20–24 మంది కన్నా అధికంగా లేరని వీరుచెబుతున్నారు.

పారిశ్రామిక శాంతి తీర్మానం అమలు

ప్రభుత్వానికి జాతీయ కార్మిక కాంగ్రెసు సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: గత నవంబరులో కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడిన "పారిశ్రామిక శాంతి" తీర్మానాన్ని అమలు జరుపవలసిందిగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ భారతజాతీయ కార్మిక కాంగ్రెసు కార్యవర్గం నేడు తీర్మానించింది.

ఉత్పత్తి అధికం చేయడానికి, రక్షణకృషికి బాగా సహకరించడానికి, వీలయినంతవరకు తగాదాలను స్వచ్ఛంద మధ్యవర్తిత్వ తీర్పుకు వదలడానికి, ఉభయపక్షాలు ఆ తీర్మానంద్వారా అంగీకరించాయి, అత ఆనరస్థితి ప్రారంభ కాలంలో కనుపించిన ఉత్సాహాన్ని జాతి అవసరాలకు తగినట్లుగా వాడుకోలేదు. తీర్మానాన్ని అమలు చేయడానికి అనుబంధ సంఘాలన్నీ కృషి చేయగలవని జాతీయ కార్మిక కాంగ్రెసు హామీ నిచ్చివున్నది. ప్రభుత్వ-ప్రయివేటు రంగాలలోని ప్రతివ్యక్తి అలాగే హామీ నివ్వాలి. అత్యవసర స్థితికాలంలో కూడా ఈ పద్ధతిన్ని అమలు చేయకపోతే, మధ్యవర్తి తీర్పులకు తగాదాలను నివేదించే అవకాశాలు కూడా వన్నగిలుతాయి."

"కర్మాగార స్థాయిలో అత్యవసర ఉత్పత్తి సంఘాలు నెలకొల్పడం ద్వారా ఉత్పత్తి తదితర సమస్యలకు సంబంధించిన విషయాలు చర్చింపవచ్చును. రాష్ట్రస్థాయిలో ప్రతి పరిశ్రమలోను ద్విపక్ష సంఘాలు నెలకొల్పి వివిధశాఖల సమస్యలు చర్చించే అవకాశంకూడా కల్పించవచ్చు. భారీ పరిశ్రమలకు సంబంధించిన పారిశ్రామిక సంఘాలను పునరుద్ధరించాలి."

రాజ్యాంగం 311 సూత్రానికి ప్రభుత్వం సంకల్పించిన సవరణను విరమించాలని కార్యవర్గం విజ్ఞప్తిచేసింది. ఇది పౌర ఉద్యోగుల కిచ్చివున్న రక్షణలను కుదించివేస్తుందని హెచ్చరించింది. కార్మిక సంఘాల చట్టానికి చేయదలచిన సవరణనుకూడా ఉపసంహరించుకోవాలని కోరింది. ఈ సవరణవల్ల కోర్టు తగాదాలు, విలువుదల ఉత్తర్వులు ఎక్కువ కాగలవని సూచించింది.

లాంగింపు, బర్తరఫ్, విషయాలలో అప్పీళ్లను విచారించే అధికారులను ట్రిబ్యునల్స్‌కు, న్యాయస్థానాలకు, అధికారమిస్తూ పారిశ్రామిక తగాదాల చట్టం సవరించాలని విజ్ఞప్తి చేసింది.

కెన్యా రాజకీయపక్షాల నిర్ణయం

నైరోబి, ఫిబ్రవరి 23: కెన్యా నూతన రాజ్యాంగరచనలో తమ ఉభయులమధ్య ఉత్పన్నమయ్యే తీవ్రమయిన అభిప్రాయభేదాల విషయములో నిర్ణయాలుచేసే అధికారాన్ని వలసశాఖా మంత్రి శ్రీ డంకన్ శాండీస్‌కు వదలివేస్తూ కెన్యా ప్రముఖ రాజకీయపక్షాలు "కాను-కాడు" ఒక వప్పందానికి వచ్చినవని అధికార ప్రతినిధి ఒకరు నేడు తెలిపారు. విభేదాలు కూడా కొద్ది విషయాలపై మాత్రమే వచ్చినవని, ఇవి ఇంతకన్న సరిష్కార మార్గం ఉభయులకు తోచలేదని చెప్పారు.

శ్రీ శాండీస్ రేపు జాంజిబార్ వెడతారు. అక్కడకు వచ్చి వారం రోజులయింది.

మహారాష్ట్ర మంత్రివర్గం

సంఖ్య తగ్గింపు తీర్మానం ఓటమి

బొంబాయి, ఫిబ్రవరి 22: మహారాష్ట్ర మంత్రిమండలిలో మంది జరాన్ని తగ్గించాలంటూ ప్రతిపాదించిన తీర్మానం నిన్న రాష్ట్ర శాసనసభలో 42 ఓట్ల తేడాతో ఓడిపోయింది.

దీనిపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తాను ఈ విషయంలో పంచాయతీ గ్రుడ్డిగా అనుసరించనని ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ నిశదంచేశారు.



మద్రాసు కస్టమ్స్‌లాఖవారు స్వాధీనపరచుకున్న సామానులను సెయింట్ మేరీస్‌హాలులో గత సోమవారం వేలంపాట వేశారు. ఆ సందర్భంలో పెక్కుమంది ఆ వేలంపాట చూడడానికి వచ్చారు.



అమెరికా రాయబారి శ్రీ గాల్‌బెత్ ఢిల్లీలో నప్రూహాలులో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఇన్‌టర్నేషనల్ స్టడీవారి అధ్వర్యాన జరిగిన సభలో ఉపన్యసించారు. ఆనంస్థ డైరెక్టరు డాక్టరు ఎ. అప్పాదొరై ఆయనకు స్వాగతం చెప్పారు.

భారతీయ చలనచిత్రాలపై పాకిస్తాన్‌లో ఆందోళన

ఫిల్మ్ కళాకారుల ప్రదర్శనలు

రావల్పిండి, ఫిబ్రవరి 23: భారతీయ చలనచిత్రాలను పాకిస్తాన్‌లో ప్రదర్శించ నివ్వరాదని కోరుతూ ప్రఖ్యాత ఫిలిం కళాకారులు, నిర్మాతలు, ఇతరులు నిన్న నగరంలో పూరేగింపుచేశారు. భారతీయ చిత్రాలను బహిష్కరించాల్సిందిగా ప్రజలను, ప్రదర్శకులను, కోరారు. గవర్నరు భవనంఎదుట ప్రదర్శన జరిపారు.

ఢక్కా హైకోర్టు ఇచ్చివున్న తీర్పు ఫలితంగా భారతీయచిత్రాలను ప్రదర్శనకు ఆమోదించే పవకాశాలు కలవని, కనుక ఈ తీర్పును రద్దుచేస్తూ ఆర్డినెన్సు జారీ చేయాలని వీరి ఆందోళన.

పోర్చుగీసు తూర్పు ఆఫ్రికా భారతీయుల పంపివేత

నైరోబి, ఫిబ్రవరి 23: పోర్చుగీసు తూర్పు ఆఫ్రికానుంచి ఇక పంపివేయ బడనలసివున్న భారతీయుల సంఖ్య సుమారు 300 మాత్రమేనని భారత హైకమీషన్ ప్రతినిధి ఒకరు తెలిపారు. 850 మందిలో బయలుదేరిన నౌక బొంబాయికి వచ్చేనెల ప్రారంభంలో వస్తుంది. ఈ మిగిలిన వారికి ప్రయాణ వసతులు క్రమంగా కల్పించ బడగలవని చెప్పారు. వీరికి పునరావాసాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిగించ ప్రయత్నించగలవని వివరించారు.

మొజాంబిక్‌నుంచి గత రెండునెలలలో సుమారు 2 వేల మందిని తరలించారని హైకమీషన్ ప్రభను కార్యదర్శి శ్రీ కె. దారాషా విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా 2 వేలమంది మొజాంబిక్‌లో కలరని వీరిని వెళ్లగొట్టి దిరేసీదీ తెలియదని అన్నారు.

వివియన్ బోస్ నివేదికపై త్వరలోపార్లమెంటులోచర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: దాల్మియా జైన్ కంపెనీల వ్యవహారంలో వివియన్‌బోస్ సంఘం సమర్పించిన నివేదికపై పార్లమెంటులో చర్చ జరుగుతుందని, అయితే ఆ చర్చ ఎప్పుడు జరుగుతుందో తాను చెప్పలేనని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా రాజ్యసభలో ప్రకటించారు.

డార్జిలింగ్‌కు ప్రత్యేకరాష్ట్రం

గోర్ఖాలీగ్‌చే ఆందోళన నిలుపుదల

డార్జిలింగ్, ఫిబ్రవరి 22: డార్జిలింగ్‌కు ప్రత్యేకరాష్ట్రం కావాలనే కోర్కెను, భాషకు సంబంధించిన ఆందోళనను అఖిల భారత గోర్ఖాలీగ్ అవసర పరిస్థితి వున్నంతకాలము నిలుపుదల చేసినట్లు శాసనసభా సభ్యులు శ్రీ దేవ్‌ప్రకాశ్‌రాయ్ నేడు ఇక్కడ చెప్పారు.

గోర్ఖాలీగ్ డార్జిలింగ్ కొండప్రాంతమువరకు 'స్కాటిష్' నమూనాలో స్వపరిపాలనా రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ వచ్చారు. సేపరి ప్రాంతీయ భాషగా గుర్తించాలనే ఆందోళనకూడా బలంగానే వుంది.

1966 లో వాణిజ్య సుంకాలరద్దు

ఐరోపారాజ్యాల సన్నాహాలు

జెనీవా, ఫిబ్రవరి 19: 1966 లో అన్ని పారిశ్రామిక ఉత్పత్తులపై సుంకాలు రద్దు చెయ్యడం నిమిత్తం అందుకు సంబంధించిన సమస్త మైన వివరాలు తయారు చెయ్యనవసిందని ఐరోపా స్వేచ్ఛా వాణిజ్యసంఘ మంత్రులు యిక్కడ సభ జరిపి రహస్య అధికారులను ఆదేశించారు.

ఐరోపా నిపణి నిర్మాణను, ఐక్యతను ఉద్దేశించి, సంఘంలో సభ్యత్వం కల రాజ్యాలమధ్య వాణిజ్యాం వృద్ధి చెందడంకోసం పై చర్యలు తలపెట్టబడినవి.

హంగరీలో ఆర్. కె. నెహ్రూ

వియన్నా, ఫిబ్రవరి 22: భారత విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.కె.నెహ్రూ నేడు హంగరీ ప్రధాని శ్రీ జానోస్ కాదర్‌తో మంతనాలు జరిపారు. ఆ తర్వాత ఆయన ఈ హంగరీ విదేశ వ్యాపార మంత్రి శ్రీ జెనో ఇంజ్‌తో మంతనాలు సాగించారు.

దిగుమతి నిషేధంవున్న వస్తువుల అమ్మకాలు

భారత ప్రభుత్వం కొత్తనిబంధన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: కొంతకాలంగా వ్యాపారవర్గాలకు దిగుమతి నిషేధింపబడిన కొనుగోలు వస్తువుల బహిరంగ అమ్మకాన్ని అరికట్టటానికి భారతప్రభుత్వం చర్యలు తీసుకున్నది. కొత్త కస్టమ్స్ చట్టంక్రింద దొంగ వస్తువుల చేరవేతను అరికట్టే చర్యల్లో ఇదొక భాగం.

ప్రయాణీకులు వ్యక్తిగత ఉపయోగానికి లేక గృహోపయోగానికి వస్తులేకుండా, దిగుమతి నిబంధనలు లేకుండా భారత్‌కు తీసుకుని వచ్చే వస్తువులు లేక కానుకగా రవాణాచేయబడే వస్తువులు నాటి మొదటి బజారు ధర 50 శాతంకన్నా తగ్గేలోగా అమ్మబడినా, అమ్ముజూపినా, ప్రకటించినా స్వాధీనం చేసుకోబడతాయని అట్టి వస్తువులను కొనేవారు, అమ్మేవారు అత్యధికమైన జరిమానాలను చెల్లించుకోవాల్సి వుంటుందని అధికారప్రకటన వెల్లడి చేసింది.

బంగారు అక్రమరవాణా: ఇద్దరి అరెస్టు

బెంగుళూరు, ఫిబ్రవరి 21: లక్ష రూపాయల విలువచేసే 7878 గ్రాముల బంగారాన్ని బొంబాయిమండి అక్రమంగా తీసుకవస్తున్నందున నేటి మధ్యాహ్నం యిక్కడి విమానాశ్రయంలో ఇద్దరిని స్థానిక కేంద్ర ఎక్సైజు శాఖవారు అరెస్టుచేశారు. అరెస్టయిన ఇద్దరు వ్యాపారులపేర్లు గణేశ్‌చంద్ మనీలాల్ గాంధీ, మనిక్‌చంద్ అని తెలుస్తోంది. (స్వ. వి.)

మాస్కోకు కుజ్నెత్సోవ్ ఆకస్మిక ప్రయాణం

జెనీవా చర్చలలో ప్రతిష్టంభన

జెనీవా, ఫిబ్రవరి 23: నిరాయుధీకరణ చర్చలలో పాల్గొంటున్న రష్యా ప్రతినిధి, శ్రీ కుజ్నెత్సోవ్ నేడు హఠాత్తుగా మాస్కోకు బయలుదేరారు. బహుశా సంప్రతింపుల కోసమై వుంటుందని పరిశీలకుల భావం.

సోమవారంనాటికి వస్తుత సమావేశం ప్రారంభమై రెండువారాలు నిండినట్లవుతుంది. ప్రయోగస్థల తనిఖీల సంఖ్యగురించే ప్రతిష్టంభన ఏర్పడివున్నది.

సోవియట్ భూభాగంపై ఏడు తనిఖీలు జరుపనిస్తే వప్పుకుంటామని అమెరికన్లు నిధిగా రష్యన్లతో జరిపిన సంభాషణలసందర్భంలో చెప్పారు. కాని కుజ్నెత్సోవ్ మాత్రం రెండో మాటే మించవరదని గట్టిగా వాదిస్తూ వచ్చారు.

అమెరికా తాజాసూచనను రష్యా విరాకరించడం వాషింగ్టన్ వర్గాలకు ఆశ్చర్యం కలిగించలేదు. సమాలోచనల అనంతరం అమెరికా ముఖ్యప్రతినిధి శ్రీ విలియం ఫాస్టర్ నేటి రాత్రి ఇక్కడకు తిరిగివస్తున్నారు. సోమవారం నాడు 17 రాజ్యాల సమావేశంలో అమెరికా వైఖరిని వివరీకరించగలరు.

రక్షణ నిధికి రు 45.28కోట్లు

బంగారం, బంగారు నగల విరాళాలు 15,66,891 గ్రాములు అనగా సుమారు 1,34,538 తులాలు అందాయి.

సైనికధామములు, కంటోన్మెంటుల సర్వీసు, అనుబంధసంస్థలు ఇంతవరకు రు1,36,351.00 సమర్పించాయి.

కంటోన్మెంటుబోర్డులు రక్షణ సర్టిఫికేట్లు, బాండ్లలో రు 4,79,900 లు పెట్టుబడి పెట్టాయి:

విదేశాంగశాఖలో సాంకేతిక విభాగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: భారత విదేశాంగ శాఖలో సాంకేతిక విభాగాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించింది. అయితే కొన్ని అవాంతరాల కారణంగా ఈ విభాగం ప్రారంభం ఆలస్యం కావచ్చునని లోక్‌సభ అంచనాల సంఘం నివేదికలో పేర్కొనబడింది.

చైనాకు వ్యతిరేకంగా రష్యా సహాయంచేయదు

భారతనాయకుల అడియాసలపై జనరల్ కరియప్ప ఖండన

పాట్నా, ఫిబ్రవరి 22 చైనా దండయాత్ర విషయంలోగాని, లేక చైనాఆక్రమించుకున్న ప్రాంతాల విముక్తివిషయంలోగాని రష్యా సహాయం చేస్తుందని ఆశ పట్టి అడియాస అని జనరల్ కరియప్ప ఈమధ్య దినపూర్‌లో మాట్లాడుతూ జనరల్ కరియప్ప స్పష్టంచేశారు.

చైనాను నిరోధించడానికి భారత పాకిస్తాన్‌ల సమిష్టి పూనిక అవసరమని, అందుకోసం ఈ రెండుదేశాలు తమమధ్యవున్న సమస్యలను అన్నింటిని పరిష్కరించు కోవాలని ఆయన సూచించారు.

దేశాన్ని రక్షించుకోడానికి, శాంతిని కాపాడుకోడానికి భారతదేశం అన్నినిధులాగను బలపడాలని యుద్ధోన్మాదులకు "బలం"లప్ప ఇంకో విషయం అర్థంకాదని ఆయనచెప్పారు.

రష్యా నాపేకునికి ధరావతుపై జామీను

ఢిల్లీ కదిలిపోరాదని ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: రు 50 చొప్పున రెండు ధరావతులు ఇచ్చేపద్ధతి న్యూఢిల్లీ సబ్ డివిజనల్ మేజస్ట్రేటు శ్రీ ఎస్. ఎస్. కక్కర్ రష్యా నివాసుడు వి. ఎస్. తారసోవ్ జామీను దరఖాస్తును అనుమతించారు.

తారసోవ్‌పై దొంగతనం చేశాడనే నేరంపీద విచారణ జరుగుతోంది.

విచారణ పూర్తి అయ్యేదాకా తారసోవ్ ఢిల్లీలో వుండాలనే షరతుమీద ఈ జామీను ఆమోదింపబడింది.

గాంధీ వర్ధంతి

భారత సర్వసేవాసంఘం నిర్ణయం

కలకత్తా, ఫిబ్రవరి 22. ఇకనుంచి మహాత్మాగాంధీ వర్ధంతి (జనవరి 30)ని ప్రపంచ శాంతిదినోత్సవంగా జరిపించాలని అఖిలభారత సర్వసేవా సంఘంవారు నిర్ణయించారు.

ఫిబ్రవరి 17, 18 లలో వారణాసిలో జరిగిన ఈ సంఘం సమావేశాలలో ఈ నిర్ణయం జరిగింది.

చమురు అన్వేషణకు ద్విగుణీకృత చర్యలు

సహజవాయు పరిశీలకసంఘ నిర్ణయం: వృద్ధిపథంలో మార్పులు

డెహ్రాడూన్, ఫిబ్రవరి 23: భారతదేశంలో చమురుగనులను ఎక్కువగా కనిపెట్టటానికి తనకృషిని ద్విగుణీకృతం చేయాలని సహజవాయువుల పరిశీలకసంఘం నేడిక్కడ అత్యవసరంగా సమావేశమై నిర్ణయించింది. ఈపని సాధించటానికి ఈ సంఘంయొక్క ప్రస్తుత వ్యవస్థలో ప్రధానమైన మార్పులు చేయాలని గూడా ఈ సమావేశం నిశ్చయించింది.

ఈ సమావేశానికి గనులు, ఇంధనాలశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవియా అధ్యక్షత వహించారు. ప్రతిప్రాజెక్టుస్థలంవద్ద పని చేస్తున్న అధికారులకు పాలన, సాంకేతిక విషయాల్లో విచక్షణాధికారాలను యివ్వాలని నిర్ణయించింది. పని త్వరితంగా సాగటానికి ఈ అధికారాలు అవసరమని పరిశీలకసంఘం అభిప్రాయపడ్డది.

పశ్చిమబెంగాల్, కావేరీతీర ప్రాంతము, కాంబే కోస్తాప్రాంతాలు మరికొన్ని కొత్త ప్రాంతాల్లో చమురుజలలను కనిపెట్టటానికి రంధ్రాలు త్రవ్వాలనికూడా ఈ అత్యవసర సమావేశం నిశ్చయించింది.

ప్రస్తుత ప్రాజెక్టు ప్రాంతాలను చిన్న చిన్న ప్రాంతాలుగా పునర్విభజనచేసి ప్రతి టెక్నీషియన్‌కు ఒకనిర్ణీత కార్యభారాన్ని అప్పగించాలనీ, అప్పుడు బాధ్యతను గట్టిగా నిర్ణయించటానికి వీలుంటుందనీ ఈ సమావేశం అభిప్రాయపడ్డది.

కొలంబో ప్రతిపాదనల ఆమోదంలో ప్రమాదం

శ్రీ అశోకమెహతా వివరణ

అలహాబాదు, ఫిబ్రవరి 23: చైనీయుల బెదదయూ లాన దేశం ప్రమాద భూయిష్టమైన క్లిష్టపరిస్థితిని ఎదుర్కొంటున్నదని చైనా తిరిగి భారత్‌పై పెద్దపెట్టున దాడి చేస్తుందేమో ఎవరూ చెప్పలేరని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోకమెహతా నేటి రాత్రి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలను ఆమోదించటం ప్రజల ఉత్సాహాన్ని, పట్టుదలను తీణింపజేసిందనియుద్ధ విరమణతో యుద్ధం ముగిసిందనే భ్రాంతిలో ఉండరాదని దురాక్రమణను పూర్తిగా తొలగిస్తేనే తప్ప విశ్రాంతి తీసుకోమని ప్రజలు శపథం తీసుకోవాలని వారు విన్నవించారు.

కాశ్మీరు సమస్యపై అటు భారత్‌లో సంప్రతింపులు జరుగుతూవుండగానే పాకిస్తాన్ చైనాతో చేయలుకలిపిందని దేశానికి విపత్కరమైన ఎటువంటి అపాయం ముంచుకొస్తుందోచెప్పలేమని ప్రజలుఅప్రమత్తులుగాఉండాలని వారు హెచ్చరించారు.

హోంగార్డుల దళంలో ప్రజలు చేరాలని వారు ఉద్బోధించారు.

ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీల ఏలేన సమస్యలో అభిప్రాయభేదాలు తలెత్తిన అంశాలను రెండుపక్షాల సమావేశం అంతిమ నిర్ణయాన్ని తీసుకునేంతవరకు వాయిదావేసి ఉంచాలని శ్రీ మెహతా పత్రికాగోష్ఠిలో వెల్లడిచేశారు.

నాగపూర్ ఆంధ్ర విద్యార్థి సంఘం వార్షికోత్సవం

నాగపూర్, ఫిబ్రవరి 21: నాగపూర్ ఆంధ్ర విద్యార్థి సంఘం 16 వ వార్షికోత్సవం యీనెల 10 వ తేదీన జరుపబడినది. కార్యదర్శి వార్షిక నివేదికను సమర్పించారు. డా॥ పి. ఎస్. శాస్త్రి ఆంధ్ర విద్యార్థిసంఘం పురోభివృద్ధి దాని ఆవశ్యకతను గూర్చి ఉపన్యసించారు. తరువాత ఆంధ్ర విద్యార్థి సంఘం నిర్వహించిన వివిధ పోటీలలోనూ, పరీక్షలలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న ఆంధ్రవిద్యార్థులకు శ్రీ ఎం. డి. నియోగి బహుమత్యు ప్రదానంచేశారు. సంఘాధ్యక్షుని తుది పలుకులతో కార్యక్రమం ముగిసింది.

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పోస్టల్ బ్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

నవీన తయారు పోర్టెబుల్ రేడియో

చిన్నసైజు సిగరెట్ కేస్ కంటె తేలికైనదిసులభంగా జేబులో ఉంచుకొనదగినది. ఎలెక్ట్రిసిటీ లేక బ్యాటరీ అనవసరము. ఇంపైనశబ్దము. స్థానికంగా ప్రపంచంలో అన్ని స్టేషన్లు వినవచ్చును ధర రు. 28/- స్పెషల్ డిస్కౌంట్ కరకము రు. 34/- వి. పి. పి. పార్సెలు రు. 3-50 సరియైనచిరునామా అవసరము. నేడే ఆర్డరివ్వండి.

SATISH & Co. (APM)
Jama Masjid, Delhi-6.

బొల్లి అనగా (తెల్లమచ్చలు)

నివారణకు ఆయుర్వేద చికిత్స. సలహాలు పుచితంగా కేట్లాగుకు వ్రాయండి. లేక నేరులో సంప్రదించండి. ఆయుర్వేదవైద్య K.N. పండిత్. వీరరత్న ఫార్మసీ, Z-118, గ్రెయిన్ బజార్, సిటిమార్కెటు, బెంగళూరు సిటి.

మంచి నాణ్యమైన ఫర్నిచరుకు

CROMELITE MANUFACTURING

ట్యూబులర్ ఫోల్డింగ్ ఫర్నిచరును కొనండి

GANESH'S

ది గణేశ్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లి॥
64-65 నజఫ్‌గర్ రోడ్,
న్యూఢిల్లీ - 15.

వారు సంతోషపూర్వకముగా

సికిందరాబాదునకు తమ అధికార వర్తకులుగా

1. ప్రదీప్ ఎలెక్ట్రిక్ కార్పొరేషన్
(ప్రొప్రయిటర్: డి. కృష్ణమూర్తి)
3119, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్-(ఎ.పి) వారినిన్ని

హైదరాబాద్‌నకు తమ అధికార వర్తకులుగా

2. బిజ్‌లి మహల్
జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, హైదరాబాదు (ఎ.పి)
ఫోన్: 4559 వారినిన్ని

గణేశ్ డిలైట్
పంకాలకు
నియమించితిమని ప్రకటింప సంతసిస్తున్నారు.

తెలంగాణా ప్రాంతమునకు యేజెంట్లు:
మదుర సౌత్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్,
6-సి, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్.
ఫోన్: 74879 || తంతి: CAUSTIC

లంకెకు లంకె
సుతి మెత్తగా, మృదువుగా తిరిగే
టి.ఐ. సైకిల్ చెయిన్‌లు

అంచేతే మీ సైకిల్‌కు టి.ఐ. సైకిల్ చెయిన్ వేసుకొంటే ఆ సైకిల్ త్రొక్కడం మహా సరదాగా వుంటుంది. ఖచ్చితమైన ప్రమాణాల ప్రకారం అతి మేలిమి ఉక్కుతో తయారు చేయబడుతున్నందున టి.ఐ. సైకిల్ చెయిన్‌లు బలిష్ఠంగా వుంది, చాలాకాలం పనిచేయగలవు. కొత్త సైకిల్‌కు వేసుకోడానికి, లేదా అరిగిపోయిన వాటిని తీసివేసి దానిబదులు వేసుకోడానికి టి.ఐ. సైకిల్ చెయిన్‌కు సాటిరాగలది యీనాడు మరొకటి లేదు.



టి.ఐ. సైకిల్ చెయిన్‌లు
గట్టితనానికి, మన్నికకు

70 సంవత్సరాలు అనుభవం కలిగి, రోలర్ చెయిన్ ఉత్పత్తిదారుల పెద్ద సంస్థలలో ఒకటి అయిన అమెరికాలోని డైమండ్ చెయిన్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ సాంకేతిక సహకారంతో ఇవి ఉత్పత్తి చేయబడుతున్నవి.

ఉత్పత్తిదారులు:
టి. ఐ. డైమండ్ చెయిన్ లిమిటెడ్, మద్రాసు.

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703